News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :355 | ఖమ్మం | శుక్రవారం ఫిబ్రవరి 7, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

ఓవర్ టు ఢిల్లీ: హస్తినకు అధికార పక్షం, ప్రతిపక్షం

హైకమాండ్ పిలుపుతో సీఎం, పీసీసీ చీఫ్

సుప్రీంకోర్టు కేసు అంశంపై కేంద్ర మంత్రులను కలిసిన కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్ర రాజకీయాలు హస్తినకు షిఫ్ట్ అయ్యాయి. ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ వెళ్లారు. అక్కడ కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, నితన్ గడ్కరీతో భేటీ అయ్యారు. యూనివర్సిటీల అంశంపై వినతిపత్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సాయంత్రం ఢిల్లీ బయల్దేరి వెళ్తున్నారు. ఏఐసీసీ టాప్ లీటర్లు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ కానున్నట్లు సమాచారం. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన, ఎస్సీ వర్గీకరణ వివరాలను వివరించబోతున్నట్లు తెలుస్తోంది.



స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం

కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగండి

గీత దాటొద్దు..

- సమస్యలుంటే పార్టీకి చెప్పండి
- బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరిక
- 'స్థానిక' ఎన్నికలు ప్రతిష్టాత్మకం..
- పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సీఎం దిశానిర్దేశం

కులగణనపై ఉత్తర తెలంగాణలో భారీ సభ

ఎస్సీ వర్గీకరణపై ఉమ్మడి నల్లగొండలో పబ్లిక్ మీటింగ్

వివరాలు 2లో..

ఆ 10 మంది దూరం

ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.

తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీస్

బీసీ కులగణన సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. బీసీల మనోభావాలు దెబ్బతినేలా కులగణన నివేదికను తగలబెట్టినందుకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి అనేక ఫిర్యాదులు వచ్చాయి. ఈక్రమంలో తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులిచ్చింది.

వివరాలు 2లో..

సీఎల్పీ సమావేశానికి డాక్యుమెంట్లతో వచ్చిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి!

- మీటింగ్ కు తీన్మార్ మల్లన్న దూరం
- పలువురు పార్టీ మారిన ఎమ్మెల్సీలు హాజరు

గత వారం కొందరు ఎమ్మెల్యేలతో రహస్య సమావేశం నిర్వహించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సీఎల్పీ సమావేశానికి కొన్ని డాక్యుమెంట్లు తీసుకొని రావడం హాట్ టాపిక్ గా మారింది. పదే పదే ఓ మంత్రి అంశాన్ని ప్రస్తావిస్తున్న ఆయన సీఎం రేవంత్, ఏఐసీసీ ఇంచార్జి దీపాదాస్ మున్షికి పలు డాక్యుమెంట్లు అందిస్తారని తెలుస్తోంది.ఈ సమావేశానికి పార్టీ మారిన పలువురు ఎమ్మెల్సీలు హాజరవగా.. కొందరు రాలేదు. నిన్న పీసీసీ నుంచి షోకాజ్ నోటీసు అందుకున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా సమావేశానికి రాలేదు.

కులగణన మళ్లీ చేయండి.. రీ సర్వే చేస్తే తప్పేంటి..

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వండి
- ఎస్సీ వర్గకరణలో అయోమయాన్ని తొలగించండి
- మాజీ మంత్రి తలసాని

ప్రభుత్వం కులగణనను రీ సర్వే చేయాలని, రెండోసారి సర్వే చేస్తే ప్రజల్లో ఎలాంటి అయోమయం ఉండదని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఇవాళ సికింద్రాబాద్‌లోని పద్మారావునగర్ లో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంతో తలసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే తప్పులతడకగాఉందన్నారు. సర్వే లెక్కలలో ఎలాంటి స్పష్టత లేదన్నారు.ప్రజలలో అనేక అనుమానాలు ఉన్నాయని తెలిపారు.'2014లో కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే కంటే 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన సర్వే లో 62 లక్షల మంది జనాభా తగ్గింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికల లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. ఎస్సీ వర్గీకరణ విషయంలో ఉన్న అయోమయాన్ని తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అని తలసాని అన్నారు.

విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం

- భయపడో, రాజీపడో వెళ్లిపోతే ఎలాగని జగన్ ప్రశ్న
- ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని వ్యాఖ్య
- అసెంబ్లీ సమావేశాలను తాము బహిష్కరించలేదన్న జగన్
- లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం అని ప్రశ్న
- ఎవరినో ఒకరిని ఇరికించడం వాళ్లకు అలవాటేనని మండిపాటు

వైసీపీకి, రాజ్యసభ సభ్యత్వానికి విజయసాయిరెడ్డి రాజీనామా చేయడం రెండు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై సీఎం జగన్ ఈరోజు స్పందిస్తూ... బయటకు వెళ్లే ప్రతి రాజ్యసభ సభ్యుడికి విశ్వసనీయత ఉండాలని జగన్ అన్నారు. ప్రలోభాలకు లొంగో, భయపడో లేదా రాజీపడో వెళ్లిపోతే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయాల్లో కష్టాలు ఉంటాయని... ఐదేళ్లు కష్టపడితే మన సమయం వస్తుందని అన్నారు. విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా విశ్వసనీయత ముఖ్యమని చెప్పారు. అసెంబ్లీ సమావేశాలను

వివరాలు 2లో..

జగన్ కు మతి భ్రమించింది



- 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కంటున్నారంటూ కేశవ్ ఎద్దేవా
- కేడర్ లో నమ్మకం నింపడానికి ప్రయాసపడుతున్నారని వ్యాఖ్య
- జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయన్న కేశవ్

వివరాలు 2లో..

జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలి

కులగణనపై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ఆర్. కృష్ణయ్య. పార్లమెటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని.. జాతీయస్థాయిలో కులగణన చేపట్టాలని అన్నారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని, కేంద్ర బడ్జెట్ లో బీసీలకు 51వేల కోట్లు

వివరాలు 2లో..

సచివాలయంలో నకిలీ ఉద్యోగుల హల చల్.. ఫేక్ ఐడీ కార్డులతో ఎంట్రీ..

తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల హల్ చల్ చేశారు.. ఫేక్ ఐడీ కార్డులతో రోజుకో వ్యక్తి సచివాలయంలోకి ఎంటర్ అవుతున్నట్లు వెలుగులోకి వచ్చింది.. రోజుకో నకిలీ ఉద్యోగిని పట్టుకుంటున్నామని సచివాలయ భద్రతా సిబ్బంది తెలిపారు. గురువారం (ఫిబ్రవరి 6, 2025) మరో ఫేక్ ఉద్యోగిని పట్టుకున్నట్లు తెలిపారు సచివాలయ భద్రతా సిబ్బంది. తహసీల్దార్ పేరిట కొంపల్లి అంజయ్య అనే సచివాలయంలోకి

వివరాలు 2లో..

చంద్రబాబు పీఏలు ఫ్రీగా వద్దామనుకుంటే కుదరదు... టికెట్ కొనాల్సిందే

- నిధుల సేకరణకు భారీ మ్యూజికల్ నైట్ నిర్వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్
- తమన్ సంగీత సారథ్యంలో ఎన్టీఆర్ ట్రస్ట్ యుఫోరియా మ్యూజికల్ నైట్
- ఫిబ్రవరి 15న విజయవాడలో కార్యక్రమం
- చంద్రబాబు రూ.6 లక్షలతో టికెట్ కొన్నారన్న నారా భువనేశ్వరి

ఏపీ సీఎం చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి ఆధ్వర్యంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ నిధుల సేకరణ నిమిత్తం ఫిబ్రవరి 15న భారీ మ్యూజికల్ నైట్ కార్యక్రమం నిర్వహిస్తోంది.

వివరాలు 2లో..

ధరల పర్యవేక్షణపై ఏపీ మంత్రుల కమిటీ సమావేశం

- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- హాజరైన ఆర్థిక, వ్యవసాయ, ఆరోగ్య శాఖ మంత్రులు
- మార్కెట్ ధరలు, ద్రవ్యోల్బణం నివారణకు చర్యలపై చర్చ
- అధికారులకు దిశానిర్దేశం

రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణపై మంత్రుల కమిటీ సమావేశం జరిగింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మార్కెట్ ధరలపై నిత్యం పర్యవేక్షణ, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు, మిల్లెట్ల (తృణధాన్యాలు) ప్రోత్సాహం, ప్రస్తుత మార్కెట్ లో

వివరాలు 2లో..

స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యం.. సీఎల్పీ దిశానిర్దేశం

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు.

బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు.

ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం.

ఎమ్మెల్యేలకు ఏమైనా సమస్యలుంటే పార్టీకి చెప్పాలి తప్ప బహిరంగంగా మాట్లాడటం మంచిది కాదని, అలా చేస్తే ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లే ప్రమాదముంటుందని.. ఎవరూ పార్టీ గీతను దాటొద్దని, ఇలాంటివి ఎవరు చేసినా సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరోక్షంగా హెచ్చరించినట్లు తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ తప్పనిసరిగా విజయం సాధించాలని.. ఇందుకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించి చెప్పడానికి అంతా కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది. గురువారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎల్పీ సమావేశం జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మాట్లాడిన తర్వాత చివర్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సుమారు ఐదున్నర గంటల పాటు జరిగిన ఈ సమావేశానికి మీడియాను అనుమతించలేదు. విశ్వసనీయవర్గాల సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలిలా ఉన్నాయి.

ఎమ్మెల్యేలు బాగా పనిచేస్తే ప్రభుత్వానికి మంచి పేరు

రాజకీయాల్లో అనేక అంశాలు ముడిపడి ఉంటాయి. వాటిని అర్థం చేసుకోకుండా బహిరంగంగా ఏమైనా మాట్లాడితే ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయి. ఏమైనా ఉంటే వ్యక్తిగతంగా చెప్పుకోవాలి. ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు విందు పేరుతో కలిశారు. కానీ, ఏదో మాట్లాడుకున్నట్లు బయటకు వచ్చింది. ఇలాంటి వాటివల్ల మీరు మునగడమే కాదు.. పార్టీకీ నష్టమన్న విషయాన్ని గుర్తుపెట్టుకోండి. మీరు అడిగే వాటిలో కొన్ని చేయగలిగేవి ఉంటాయి. కొన్ని చేయలేనివి ఉంటాయి. సొంతమా.. ప్రజలకు సంబంధించినవా? ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఎమ్మెల్యేలు ఎంత బాగా పనిచేస్తే ప్రభుత్వానికి అంత మంచి పేరు వస్తుంది. ప్రభుత్వం చేసే మంచి పనులు, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలదే. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులున్నా ఏడాది పాలనలో చాలా పనులు చేశాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. రుణమాఫీ, రైతుభరోసా, ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి హామీలన్నీ అమలు చేస్తున్నాం. మనం చేసిన పనుల్ని కూడా చేయలేదని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నాయి. వాటిని గట్టిగా తిప్పికొట్టాలి. గతంలో కులగణన, వర్గీకరణ ఎవరూ చేయలేకపోయారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గత పాలకులు ఎన్నో మాటలు మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాల జనాభా ఎంతో చెప్పాలని,

తమకు న్యాయం చేయాలని బీసీలుబీ వర్గీకరణ చేయాలని ఎస్సీ వర్గాలు దశాబ్దాలుగా పోరాడుతున్నా దేశంలో ఎవరూ చేయలేకపోయారు. కానీ, మన ప్రభుత్వం చేసి చూపించింది. గత పదేళ్లలో ఎమ్మెల్యేలు నోరువిప్పి మాట్లాడే పరిస్థితి లేదు. భారాస హయాంలో మంత్రులు చెప్పినా విన్న పాపానా పోలేదు. అలాంటి ప్రభుత్వాన్ని కాదని కాంగ్రెస్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారు. ఇప్పుడు స్వేచ్ఛగా పనిచేసే అవకాశంతో ప్రజలకు వద్దకు పాలన తెచ్చాం. ప్రభుత్వాన్ని కాపాడుకునే బాధ్యతను అందరూ తీసుకుని ఆలోచించి వ్యవహరించాలి. పార్టీ నేతలే కాకుండా సామాన్య ప్రజలను సైతం నిత్యం నేను కలుస్తుంటాను. నాకు ఎవరైనా, ఏమైనా చెప్పే అవకాశం ఉంది" అని సీఎం చెప్పినట్లు సమాచారం.

విజయసాయిరెడ్డికైనా, మరెవరికైనా... విశ్వసనీయత ముఖ్యం

- మొదటి పేజీ తరువాయి

తాము బహిష్కరించలేదని జగన్ అన్నారు. శాసనసభ సమావేశాలకు హాజరయ్యే విషయంలో కోర్టుకు కూడా వెళ్లామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలకు గైర్హాజరుపై వాళు ఏం చేసుకున్నా వాళ్ల ఇష్టమని అన్నారు. ఎదురెదురుగా ఉండి కొట్టుకోవడం ఎందుకని అన్నారు. తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వకపోవడంపై కోర్టుకు అసెంబ్లీ స్పీకర్ సమాధానం చెప్పాలని డిమండ్ చేశారు. లిక్కర్ వ్యవహారంతో మిథున్ రెడ్డికి ఏం సంబంధం? అని జగన్ ప్రశ్నించారు. మిథున్ తండ్రి పెద్దిరెడ్డి ఏ శాఖకు మంత్రి? ఆయనకు లిక్కర్ కు ఏం సంబంధమని అడిగారు. ఎవరినో ఒకరిని ఇరికించడం, కేసు పెట్టడం వాళ్లకు అలవాటేనని విమర్శించారు.

ధరల పర్యవేక్షణపై ఏపీ మంత్రుల కమిటీ సమావేశం

- మొదటి పేజీ తరువాయి

ధరల పరిస్థితిని సమీక్షించారు. మంత్రుల కమిటీ స్పందిస్తూ... డిసెంబర్ 2024లో ఆంధ్రప్రదేశ్ ద్రవ్యోల్బణం రేటు 4.34% కాగా, జాతీయ సగటు 5.22% కంటే తక్కువగా ఉందని వెల్లడించింది. ప్రభుత్వం 154 మండల కేంద్రాల్లోని సీపీ యాప్ ద్వారా ప్రతీరోజూ ధరల సేకరణ, విశ్లేషణ చేస్తోందని వివరించింది. అదేవిధంగా 151 రైతు బజార్ ధరలను విశ్లేషించడం జరుగుతుందని పేర్కొంది. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో 69 నిత్యావసర సరుకుల ధరలను క్రమం తప్పకుండా పర్యవేక్షించనున్నారు. వీటిలో ధాన్యాలు, కూరగాయలు, వంటనూనెలు, మసాలాలు ఉన్నాయి. గత ఏడాదితో పోల్చితే... కందిపప్పు (13%), గ్రౌండ్‌నట్ ఆయిల్ (4%), మిర్చి (27%) ధరలు తగ్గాయి. ఏపీ మిషన్ మిల్లెట్ వంటి పథకాల ద్వారా జొన్నలు, రాగులను ప్రోత్సహించేందుకు నిర్ణయించారు. మిడ్-డే మీల్స్, సంక్షేమ పథకాలలో మిల్లెట్లు చేర్చడం, అదే విధంగా మిల్లెట్ వాడకాన్ని ప్రోత్సహించడంపైనా అధికారులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు ధరల సమాచారం ఎప్పటికప్పుడు అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రుల కమిటీ పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా రవాణా ఖర్చులు అధికంగా ఉండడం కొన్ని ప్రాంతాల్లో ధరలు పెరగడానికి కారణం కావడంతో... ధరల అదుపుకు తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రుల కమిటీ ఆదేశాలు జారీ చేసింది.

చంద్రబాబు పీఏలు ఫ్రీగా వద్దామనుకుంటే కుదరదు... టికెట్ కొనాల్సిందే

- మొదటి పేజీ తరువాయి

ఎన్టీఆర్ ట్రస్ట్ యుఫోరియా మ్యూజికల్ నైట్ పేరిట నిర్వహిస్తున్న ఈ సంగీత విభావరికి విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదిక కానుంది. టాలీవుడ్ సంగీత దర్శకుడు తమన్ ఈ కార్యక్రమంలో తన ట్రూప్ తో ఆడియన్స్ ను ఉర్రూతలూగించనున్నాడు. కాగా, ఓ కార్యక్రమంలో నారా భువనేశ్వరి మ్యూజికల్ నైట్ కార్యక్రమం గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ టికెట్ కొని ఈ కార్యక్రమానికి రావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు కూడా తన సొంత డబ్బుతో టికెట్ కొన్నారని వెల్లడించారు. చంద్రబాబు రూ.6 లక్షలతో టికెట్ కొన్నారని, ఐదుగురికి ఒక టేబుల్ బుక్ చేసుకున్నారని భువనేశ్వరి వివరించారు. సాధారణంగా చంద్రబాబు ఖర్చులకు తానే డబ్బులు ఇస్తుంటానని, కానీ ఈసారి మాత్రం చంద్రబాబు తన సొంత ఖాతాలోని డబ్బుతో టికెట్ కొన్నారని తెలిపారు. అలాగని, చంద్రబాబు వెనుక వచ్చే ఆయన పీఏలు కూడా ఫ్రీగా వద్దామనుకుంటే కుదరదని, వారు కూడా టికెట్ కొనాల్సిందేనని ఆమె చమత్కరించారు. టికెట్ లేకపోతే మిమ్మల్ని లోపలికి రానివ్వబోమని వాళ్లని హెచ్చరించాను అని వివరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది కూడా టికెట్ కొంటేనే ఈ కార్యక్రమానికి అనుమతించడం జరుగుతుందని నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. అయితే, భువనేశ్వరితో పాటు వేదికపై ఉన్న తమన్ స్పందిస్తూ... మీరు హెచ్చరించడం కూడా ఎంతో స్వీట్ గా ఉంది మేడమ్ అంటూ నవ్వేశారు.

ఏపీ క్యాబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ముగిసిన అనంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు తెలిపారు. ఏపీ నాలెడ్జ్ సొసైటీ కెపాసిటీ బిల్డింగ్-2025కి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వెల్లడించారు. గతంలో మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం ఉండేదని, ఇప్పుడు కేంద్రం పాలసీలకు తగినట్టు ఏపీ రాజధాని అమరావతిలో అలాంటి సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా పారిశ్రామికవేత్తలను ఆదుకునేలా ఎంఎస్ఎంఈ విధానంలో మార్పులకు ఆమోదం లభించిందని తెలిపారు. విద్యుత్ సహా పలు విభాగాల్లో ఇండస్ట్రియలిస్టులకు ప్రభుత్వం ప్రత్యేక రాయితీలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదించినట్టు వివరించారు.

"కోరమాండల్ సంస్థ కోరిన రాయితీ అంశానికి ఆమోదం తెలిపాం. తిరుమలలోని లడ్డూ తయారీ పోటులో 15 మంది సూపర్ వైజర్ల నియామకానికి ఆమోదం లభించింది. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్ పరిధిలోని రైతులకు పరిహారంపైనా నిర్ణయం తీసుకున్నాం. బాధిత రైతులకు ఎకరానికి రూ.8 లక్షలు ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల కోసం అడ్వాన్స్ టైమ్ స్లాట్ పెడుతున్నాం. రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద డైనమిక్ క్యూ మేనేజ్ మెంట్ ఏర్పాటు చేస్తాం. పేదలకు ఇళ్ల విషయంలో గత వైసీపీ ప్రభుత్వం ఏమీ పట్టనట్టు వ్యవహరించింది. కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చించాం. పోలవరం నిర్వాసితుల ఇళ్లు త్వరగా పూర్తిచేయాల్సి ఉంది. పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. విద్యుత్ భారం ప్రజలపై పడకూడదని సీఎం చెప్పారు" అని మంత్రి పార్థసారథి వివరించారు.

సచివాలయంలో నకిలీ ఉద్యోగుల హల చల్.. ఫేక్ ఐడీ కార్డులతో ఎంట్రీ..

- మొదటి పేజీ తరువాయి

వచ్చారని.. తహసీల్దార్ అనే స్టిక్కర్ వాహనంలో గత కొద్దిరోజులుగా సచివాలయంలోకి వస్తున్నట్లు గుర్తించామని తెలిపారు సిబ్బంది.

అంజయ్యపై అనుమానం రావడంతో సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకొని పరిశీలించగా బండారం బయటపడిందని తెలిపారు సిబ్బంది. అంజయ్యను పట్టుకున్న సచివాలయ భద్రతా సిబ్బంది అతడిని సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.అతని దగ్గర నుంచి ఫేక్ ఐడి స్వాధీనం చేసుకున్నారు పోలీసులు.

ఒక జిరాక్స్ సెంటర్ లో ఫేక్ ఐడి కార్డ్ తయారు చేయించినట్లు విచారణలో వెల్లడయ్యిందని తెలిపారు పోలీసులు. అంజయ్యపై కేసు నమోదు చేసి ఫేక్ ఉద్యోగి దందాల పై విచారణ చేస్తున్నామని తెలిపారు పోలీసులు.

తీన్మార్ మల్లన్నకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీస్

- మొదటి పేజీ తరువాయి

బీసీ కులగణన నివేదికను తగలబెట్టడం, ఏఐసీసీ అగ్రనేత, ఆల్ ఇండియా కాంగ్రెస్ అధినాయకత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా మీడియాలో పరుష పదజాలం ఉపయోగించడం, పార్టీ ప్రయోజనాలను పక్కన పెట్టి వ్యక్తిగత ఎజెండా నెరవేర్చేందుకు ప్రయత్నిస్తున్నారని షోకాజ్ నోటీసులు తెలిపారు. ఫిబ్రవరి12లోగా షోకాజ్ నోటీసులకు వివరణ ఇవ్వాలని తెలిపిన %వూజజ% క్రమశిక్షణ కమిటీ..కాంగ్రెస్ రాజ్యాంగం నిబంధనల మేరకు వివరణ రాకపోతే కఠిన చర్యలు ఉంటాయని తీన్మార్ మల్లన్నను హెచ్చరించింది.

కేసీఆర్ ఆదేశాలతో కేంద్ర మంత్రిని కలిశాం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఢిల్లీలో ఆయన పలువురు నేతలను కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిశామని... యూజీసీ నిబంధనలను మార్చడంపై తమ అభ్యంతరాలను తెలియజేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించేలా కొన్ని నిబంధనలు ఉన్నాయని అన్నారు. గవర్నర్లకు అధికారాలు కట్టబెడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న యూనివర్సిటీల్లోని నియామకాల్లో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర లేకుండా చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తమ అభిప్రాయాలను యూజీసీకి కూడా తెలిపామని చెప్పారు.

రాష్ట్రంలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయించిన నేతలకు సుప్రీంకోర్టు ఆదేశాలతో నోటీసులు జారీ అయ్యాయని... వారిపై అనర్హత వేటు పడాల్సిందేనని అన్నారు. సాయంత్రం ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ కు బయల్దేరుతామని తెలిపారు.

జాతీయ స్థాయిలో కులగణన చేపట్టాలి

- మొదటి పేజీ తరువాయి

ఇవ్వాలని డిమాండ్ చేశారు కృష్ణయ్య. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను బీజేపీ ఎంపీలు తప్పుబట్టారని అన్నారు కృష్ణయ్య. పంచాయితీ రాజ్ చట్టాన్ని సవరించాలని.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు.రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకపోతే ఉద్యమిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో చాలా తప్పులున్నాయని.. అనేక కుటుంబాలు ఈ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని.. బీసీ నేతలతో తనను తిట్టించి దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

జగన్ కు మతి భ్రమించింది

వైసీపీ అధినేత జగన్ పై ఏపీ ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్లు తానే సీఎం అని జగన్ కలలు కనడంలో తప్పు లేదని... అయితే ఆ కలలను నిజం అనుకోవడంలోనే ఇబ్బంది ఉందని అన్నారు. జగన్ ఆ మాత్రం కలలు కనకపోతే... ఆయనకు, ఆయన కేడర్ కు నిద్ర పట్టదని ఎద్దేవా చేశారు. జగన్ కు మతి భ్రమించిందని అన్నారు. కేడర్ లో నమ్మకం నింపడానికి, మనసుకు సర్ది చెప్పుకోవడానికి జగన్ ప్రయాస పడుతున్నారని కేశవ్ అన్నారు. అసెంబ్లీని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ కలలు కల్లలుగానే మిగిలిపోతాయని చెప్పారు.

చంద్రబాబుకు సీపీఐ రామకృష్ణ లేఖ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. 2024-25 ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇచ్చిన నిధులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో ఆయన కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 3,324 కోట్లు తగ్గిన మాట నిజమా? కాదా? అని ఆయన ప్రశ్నించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది నిధుల రాక తగ్గిందని అన్నారు. వాస్తవాలను వెల్లడించకుండా ఏపీకి రూ. 3 లక్షల కోట్లు ఇచ్చామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడం దారుణమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ. 17 వేల కోట్ల అప్పులు ఉన్నాయని కేంద్రం చెపుతోందని... అలాంటప్పుడు కేవలం రూ. 11,500 కోట్ల ప్యాకేజీ ఇవ్వడం

వల్ల సమస్య పరిష్కారం కాదని రామకృష్ణ అన్నారు. ప్లాంటును కాపాడుకోవడానికి శాశ్వత పరిష్కారం చూపించి, సొంత ఇనుము గనులు కేటాయించాలని కోరారు. సెయిల్ లో విలీనం చేయాలని ఆయన సూచించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆగదనే అనుమానాలు తమకు ఇప్పటికీ ఉన్నాయని తెలిపారు.

జగన్ భార్య భారతిని నేను ఇదే కోరుతున్నా

30 ఏళ్లు తానే సీఎం అంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ నేత బుద్ధా వెంకన్న మండిపడ్డారు. జగన్ ను మానసిక వైద్యుడికి చూపించాల్సిందిగా ఆయన భార్య భారతిని కోరుతున్నానని చెప్పారు. ఐదేళ్లు నేరస్తులతో కలిసి పాలన చేసిన జగన్ కు... ప్రజలు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. ఓడిపోయి ఏడు నెలలు కూడా కాకముందే జగన్ అప్పుడే భ్రమల్లో జీవిస్తున్నారని అన్నారు.అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు కనీస గుర్తింపు కూడా జగన్ ఇవ్వలేదని వెంకన్న విమర్శించారు. ఇప్పుడు మీడియా ముందుకు వచ్చి కార్యకర్తల గురించి గంటల సేపు మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ పాలనలో వైసీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు తప్ప మరెవరూ సంతోషంగా లేరని చెప్పారు. దమ్ముంటే జగన్ అసెంబ్లీకి వెళ్లి మాట్లాడాలని సవాల్ విసిరారు. జగన్ పాలనలో మహిళలను అసెంబ్లీలో కించపరిచేలా మాట్లాడారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వంలో మహిళలను గౌరవిస్తున్నామని చెప్పారు. మీడియా ముందుకు వచ్చి జగన్ అబద్ధాలు చెబుతున్నారని అన్నారు. జగన్ 2.0లో ఇప్పుడున్న 11 సీట్లు కూడా ఉండవని ఎద్దేవా చేశారు.

పేదింటి పెళ్లి కూతురుకు పుస్తె మట్టెలు అందజేసిన సేవా దాత పరంజ్యోతి

(సీ కే న్యూస్) చేగుంట : చేగుంట.. చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో కడు పేద కుటుంబానికి చెందిన బెదరమైన ఎల్లవ్వ,బాలయ్యల కూతురు ప్రమీల పెళ్లికి ప్రముఖ సంఘ సేవకులు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ చేగుంట గ్రామానికి చెందిన అయిత పరంజ్యోతి పుస్తె మట్టెలు, చీర అందజేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు చౌదరి శ్రీనివాస్ అయిత పరంజ్యోతికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చేగుంట సొసైటీ డైరెక్టర్ అయిత రఘురాములు, రాజి వార్డ్ మెంబర్ కట్ట శ్రీనివాస్,బెదరమైన స్వామి. మఠం శ్రీశైలం. దొడ్ల రంగయ్య. కొమ్ము ఎల్లం.బెదరమైన సురేష్. చౌదరి రఘురాములు. గడీల యాదగిరి. బెదరమైన ప్రసాద్. కుమ్మరి శ్రీకాంత్. గుండమైన నవీన్ . బెదరమైన నర్సింలు. నీల రాములు గుర్రాల వంశీ. తిప్రమైన మహేష్. బోయిని రాజు. గుండమైన నరసయ్య. ఎగ్గడి కుమార్. వంగ శ్రీధర్. నీల నవీన్. మొల్క శ్రీను. నీలాంజనేయులు.షేర్ పల్లి స్వామి. నీల నవీన్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు

ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -06:నెలవారీ తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్ లోని ఈవీఎం గోడౌన్ ను గురువారం తనిఖీ చేసారు.
ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్ లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గది, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ లను, గోడౌన్ వద్ద బందోబస్తును పరిశీలించారు. భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు.
జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అధికారులు, తదితరులు ఉన్నారు.

క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న విద్యార్థినులకు అభినందనలు.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సీఎం కప్ ఫుట్ బాల్ పోటీ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -06:క్రీడల్లో అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందించారు.
గురువారం జిల్లా కలెక్టర్ ను, కలెక్టరేట్ లో సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలలో విజేతలైన వివిపాలెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు కలిసారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు సీఎం కప్ ఫుట్ బాల్ పోటీలో విజయం సాధించడం, ఖేలో ఇండియా స్థాయిలో అండర్ 13,15,17 గ్రూప్ లలో రన్నర్స్ గా నిలవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయం సాధించేలా తీర్చిదిద్దిన టీమ్ కోచ్ మాధురీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో జరిగే అనేక పోటిలలో సైతం రాణించి మంచి ఫలితాలు సాధించాలని, క్రీడాకారులకూ అవసరమైన వసతులు, సౌకర్యాల కల్పనకు ప్రభుత్వం పూర్తి చర్యలు తీసుకుంటుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కోచ్ ఆదర్శ కుమార్, విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రోగులకు స్వాంతన కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఫిబ్రవరి -06:సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.
గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి. విభాగాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు. అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు, మానసిక సమస్యలు, కిడ్నీ, కాలేయ సమస్యలు, నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు.
ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి. క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), రొమ్ము, నోటి క్యాన్సర్, మధుమేహం, పక్షవాతం, గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు.
అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు, ఫిజియోథెరపీ, మందులు అందించే గది, క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం, ఇన్ పేషెంట్ వార్డు, గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు. ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు, మందులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ, మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు. కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్, టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం, సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్, అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు.
అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ రాంబాబు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- గ్రౌండ్ లెవెలింగ్ చేసి వెంటనే ఎర్ర మట్టి వేయాలి
- వర్షపు నీరు నిల్వకుండా డ్రైయిన్ నిర్మాణానికి ప్రతిపాదనలు
- వివిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం/ రఘునాథ పాలెం, ఫిబ్రవరి -06:ఫుట్ బాల్ మైదానంలో అవసరమైన వసతులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు.
గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం వివిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, పాఠశాలలోని ఫుట్ బాల్ మైదానాన్ని పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా గ్రౌండ్ లెవెలింగ్ చేయడం, ఎర్ర మట్టి వేయడం, ఎటువంటి రాళ్ళు లేకుండా గ్రౌండ్ ను శుభ్రం చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.
గ్రౌండ్ లో ఉన్న పెద్ద చెట్లను తొలగించవద్దని, అక్కడ కూర్చోని గేమ్ చూసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మురికి నీరు గ్రౌండ్ లోకి రాకుండా డ్రైయిన్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి నివేదిక అందించాలని అన్నారు. పాత భవనాల డిమాలిషన్ కు సైతం ప్రణాళికలు రూపొందించాలని అన్నారు.
గ్రౌండ్ కు కాంపౌండ్ వాల్ ఉందని అధికారులు తెలిపారు. గ్రౌండ్ లో ఫుట్ బాల్ ప్రాక్టిస్ చేసుకునేందుకు వీలుగా అవసరమైన నెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రౌండ్ లెవెలింగ్ చేసి, అవసరమైన అభివృద్ధి పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,కోచ్ ఆదర్శ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్.ఎస్ ను బీసీ సమాజం క్షమించదు

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

సి కె న్యూస్ ప్రతినిధి
ం-గడిచిన 10 ఏళ్ల టిఆర్ఎస్ పాలన లో బీసీలను అణిచివేసిన విధానాన్ని బీసీ సమాజం మరిచిపోదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపు శ్రీనివాస్ అన్నారు. గురువారం నాడు స్థానిక సత్తుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇటీవలన కాంగ్రెస్ పార్టీ కులగణన ను అసెంబ్లీలో ఆమోదించటంతో యావత్ తెలంగాణ బీసీ ప్రజానీకం సంతోషంగా ఉందని దేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులాలవారీగా జనాభా లెక్కలను తీయటం సంతోషకరమని ఆయన అన్నారు. అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తానని చెప్పటం శుభ పరిణామం అని ఆర్థికంగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో బీసీలు వెనుకబడి ఉన్నారని ,ఈ సమాజంలో వారు కూడా ఆత్మగౌరవంతో జీవించాలని మొట్టమొదటిసారిగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు బీసీలకు రిజర్వేషన్లను తీసుకువచ్చారని ఆ తర్వాత జరిగిన పరిణామాల్లో కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల రిజర్వేషన్లను 34 శాతానికి పెంచిందని వారు తెలిపారు. కానీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను అణిచివేసే కుట్రలో భాగంగా 34 శాతం ఉన్న రిజర్వేషన్లు 21 శాతాన్ని తగ్గించిన దుర్మార్గమైనటువంటి ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆయన మండిపడ్డారు. ఈనాడు బలహీన వర్గాల ఉన్నత కోసం కాంగ్రెస్ పార్టీ ఆలోచన చేస్తా ఉంటే ఈ రాష్ట్రంలో బిఆర్ఎస్ బిజెపిలు మాత్రం దాన్ని అడ్డుకునేటువంటి ప్రయత్నం చేస్తా ఉన్నాయని, ఎన్నడు బీసీల గురించి మాట్లాడినటువంటి కల్వకుంట్ల కవిత కూడా బీసీల ఆర్థిక స్థితిగతులపై ఆర్టికల్స్ రాయటం హాస్యాస్పదమని శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ బీసీ సమాజం చాలా చైతన్యం కలిగిన వారిని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం బీసీలను అణచివేసిన విధానాన్ని మర్చిపోరని ఆయన తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రాజకీయ రిజర్వేషన్ అందిస్తానన్నందుకు కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి,కాంగ్రెస్ పార్టీ సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, సీనియర్ బీసీ సంఘ నాయకులు వినుకొండ కృష్ణ, సుబ్బారావు, రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు వీరివాడ నాగభూషణం ఎన్ ఐ ఎస్ యు విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు అరవపల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గణేష్, మానుకోట ప్రసాద్, దుస్తా వెంకటేశ్వర్లు, పాపారావులతో పాటు గా పెద్ద సంఖ్యలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎన్ డి డి కార్యక్రమం అమలు పై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, కొత్తగూడెం మండల పరిధిలో గల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సపయబస్తీ, రామవరం, పాత కొత్తగూడెం పి పి యూనిట్ సిబ్బందికి డాక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్ అందరికీ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అమలు చేయడంపై మండల స్థాయి టాస్క్ ఫోర్స్ మీటింగ్ కొత్తగూడెం మునిసిపల్ ఆఫీస్ నందు నిర్వహించడం జరిగింది.పట్టణ పరిధిలో గల ప్రభుత్వ ప్రవేటు పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాల చదువుతున్న పిల్లలకు, 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగు నివారణ మాత్రలు ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించవలెను, అపరిశుభ్రమైన పరిసరాలు, చేతుల శుభ్రం చేసుకోకపోవడం, మరుగుదొడ్లను వాడిన తర్వాత చేతులు కడుక్కోకపోవడం, కాళ్లకు చెప్పులు లేకుండా బహిరంగ ప్రదేశాలలో మలమూత్ర విసర్జన చేయడం, పిల్లలు మట్టిలో ఆడుకోవడం కాళ్లకు చిన్న చిన్న గాయాలు అవడం వలన మట్టి ద్వారా వ్యాపించే వ్యాధులు సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మింతిస్ కొంకి పురుగు, నులిపురుగు, బద్దె పురుగు, ఎలిక పాము, మొదలగు పరాన్న జీవులు మట్టి ద్వారా శరీరంలోకి ప్రవేశించి మనము తీసుకునే ఆహారంలో ఎక్కువ భాగము పరానజీవులు తీసుకుని మనకు అనారోగ్యాన్ని కలిగిస్తాయి ఎక్కువగా రక్తహీనత రావడం, చురుకుగా లేకపోవడం మగతగా ఉండడం, ఆహారం జీర్ణం కాకపోవడం తరచుగా కడుపులో నొప్పి రావడం మొదలగు ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటారు వీరందరికీ సంవత్సరానికి రెండు పర్యాయాలు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఈ జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు స్కూలు టీచర్లు అందరూ భాగస్వాములు అవ్వాలని అంగన్వాడి కేంద్రాలలో ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయాలని తెలియజేశారు నలిపరుగు నివారణ కొరకు వేసే ఆల్బెండజోళ్ళు మాత్రల వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని తల్లిదండ్రులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఆల్బెండ జోల్ టాబ్లెట్ వేసుకోవచ్చు అని తెలియజేశారు ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల సిబ్బంది అందరూ కూడా జాతీయ నులిపురుగు నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగస్వామం అవ్వాలని తెలియజేశారు మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా జరుగుతున్న స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేసి తరువాత జిల్లా కలెక్టర్ సందేశము చదివి వినిపించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్ . డాక్టర్ రాము డాక్టర్ దుర్గ డాక్టర్ రిషిత ,శేషాంజన్ స్వామి కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ దయాల్ మండల విద్యాధికారి , రాంప్రసాద్ హెచ్ ఇ ఓ, కరుణేశ్వరి ,శ్రీనివాస్,శారదా అంగన్వాడీ సూపర్ వైజార్స్,ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

హాస్పిటల్ కార్మికుల కడుపు మాడుస్తున్న ప్రభుత్వం.....!

- సిఐటియు కన్వీనర్ ఎం.బి నర్సారెడ్డి...
- సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి కార్మికుల ధర్నా
- సూపర్డెంట్ ముదిగొండ రామకృష్ణ కి వినతి పత్రం

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు గత ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా వాళ్ల కడుపులు మాడుస్తూ అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అధికారుల చర్యలను నిరసిస్తూ ఏరియా హాస్పిటల్ ముందు శానిటేషన్ ,పేషంట్ కేర్ ,సెక్యూరిటీ సిబ్బంది ముకుమ్మడిగా హాస్పటల్ గేటు ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ హాస్పటల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఇచ్చే అరకొర వేతనాలు కూడా సక్రమంగా సకాలంలో ఇవ్వకపోవడం వలన వారి ఆర్థిక పరిస్థితి మరింత దిగజారి అప్పులు కూడా దొరకక ఇంటిలో ఉన్న వస్తువులను తనకా పెట్టుకుని జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు ఇంటి అద్దెకట్టలేక పిల్లల స్కూలు ఫీజులు కట్టలేక నిత్యవసర వస్తువులు ఇచ్చే కిరాణాల్లో ఇవ్వకపోవడం వలన ఏమి చేయాలో పాలు పోని పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. గత ప్రభుత్వం లో కూడా ఇదే విధానం కొనసాగినప్పటికీ ఈ ప్రభుత్వము వచ్చిన తర్వాత కూడా ఏమాత్రం మార్పు లేకపోవడం వలన వారి జీవితాల అ గమ్య గోచరంగా మారినాయని విమర్శించారు. కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు ఎంపీలు కరెక్ట్ గా ప్రతినెలా లక్షల లక్షలు జీతాలు పొందుతూ కార్మికుల సమస్యలు మాత్రం అసెంబ్లీలో చర్చించే తీరిక కూడా లేకపోవడ%శీ% చాలా దుర్మార్గమని విమర్శించారు. ఇది ప్రజా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటూ మేము బ్రహ్మాండంగా ఆసుపత్రులకు నిధులు కేటాయిస్తున్నామని డాంబిగాలు పలుకుతున్నది తప్ప ఆచరణలో శూన్యమని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కార్మికుల జీతభత్యాల విషయంలో కలగజేసుకొని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలు విడుదల చేయకపోతే ఈ నెల 15వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగుతారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానికంగా ఉన్నటువంటి పిఓ జిల్లా కలెక్టర్ గారు చొరవ చూపి వీరి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని డిమాండ్ చేసినారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సిబ్బంది ముదిగొండ రామకృష్ణ కు వినతి పత్రం అందించారు. కార్మికుల ఉద్దేశించి రామకృష్ణ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను అధికార దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం శివాజీ సిఐటియు నాయకులు అజయ్ కుమార్ రాఘవయ్య మరియు హాస్పటల్ కార్మిక సంఘ నాయకులు రమ, రమణమ్మ, కృష్ణ, నరేంద్ర, రమేష్ ,వరలక్ష్మి ,,అంజలి కుమారి ,బయమ్మ తదితరులు పాల్గొన్నారు

శక్తి సదన్ కేంద్రంను సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 06, విద్యానగర్ కాలనీ, కొత్తగూడెం లో ఉన్న శక్తి సదన్ కేంద్రం ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి గురువారం సందర్శించారు. ఆపదలో ఉన్న మహిళలకు ఆశ్రయం, ఆహారం, దుస్తులు, వైద్యం, సంరక్షణ వంటి ప్రాథమిక అవసరాల కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని న్యాయ మూర్తి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మహిళలు, బాలికలకు న్యాయ సహాయం మరియు మార్గదర్శకత్వం కల్పించి వారికి పూర్తి భరోసా కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి నిరాధారణకు గురి అయిన బాలికల సమస్యలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అనంతరం వన్ స్టాప్ సఖి సెంటర్ మరియు చమన్ బస్తి కొత్తగూడెంలో ఉన్న జ్యోతి అనాధాశ్రమం ను సందర్శించి అక్కడ వృద్ధులకు అందుతున్న సౌకర్యాల గురించి ఆరా తీశారు. కొంత నిత్యవసర సామాగ్రిని అందించారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, న్యాయవాది మెండు రాజమల్లు, శక్తి సదన్ నిర్వాహకులు, పారాలీగల్ వాలంటీర్ బి. రాజమణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ రామలింగేశ్వర దేవస్థానానికి విరాళం...

పెబ్బేరు మున్సిపాలిటీ ఫిబ్రవరి /6 (సి కే న్యూస్)పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రామలింగేశ్వర దేవస్థానం నిర్మాణానికి ,పెబ్బేర్ భవన కార్మికుల సంఘం వారు గుడి నిర్మాణం కోసం 30121/- రూపాయలు విరాళంగా అందజేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో రామలింగేశ్వర దేవస్థానం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి మానవత్వం ప్రదర్శించిన పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,స్థానిక హాస్పటల్ నందు రక్తం లేక ఇబ్బంది పడుతున్న బాధితులకు అండగా పరివర్తన యశోద ఫౌండేషన్ సేవాసమితి సభ్యులు తెలుసుకొని వారికి రక్తదానం చేయడం జరిగిందని పరివర్తన యశ్వంత్ ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి నిరంతరం పేద ప్రజల కోసం వాళ్ళ అభ్యున్నతి కోసం పనిచేస్తుందని, రక్తదానం చేయడం అనేది ప్రతి ఒక్కరి బాధ్యతని, రక్తం దానం చేయడం వలన ఒంట్లో రక్తం లేక అనారోగ్యానికి గురైన వారికి ప్రాణదానం చేయడమేనని అన్నారు. అనారోగ్యానికి గురైన, ప్రమాదాల గురైన ,రక్త హీనతతో బాధపడుతున్న వారికి రక్తదానం చేసి విజేతగా నిలవాలని పిలుపునిచ్చారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండ జోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధి మధ్యం నివారించవచ్చు, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి జిల్లాలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండ జోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

జిల్లాలో 336,212 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలి అన్నారు. ప్రజలకు అర్బెండ జోల్ మాత్రల ఉపయోగాల పై కళా జాతర బృందాలు మరియు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి, పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 17వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని, అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, మహిళా, శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతి జాతీయ సెలవు దినంగా ప్రకటించాలి.

గూగులోత్ బద్రు నాయక్ సేవాలాల్ సేన భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,సద్గురు సంత్ సేవ లాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15 నా జాతీయ సెలవు దినం ప్రకటించాలని. అలాగే గోర్ బోలి భాషను 8 వా షెడ్యూల్ చేర్చాలని . భారతదేశంలో లంబాడా బంజారా జాతి జనాభా 16 కోట్లు. అలాగే తెలంగాణలో లంబాడ బంజారా జనాభా 45 లక్షల ఉన్నారు. సద్గురు సంత్ సేవ లాల్ మహారాజ్. బంజారా జాతిని ఏకం చేసి సన్మార్గంలో నడవాలని జాతీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన మహా గొప్ప వ్యక్తి సేవలాల్ మహారాజ్ అని కొనియాడారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను సేవాలాల్ మహారాజ్ జయంతిని జాతీయ సెలవు దినం ప్రకటించాలని పేర్కొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06,నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఖమ్మం వారి సహకారం తో, భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో ఆటల పోటీలు నిర్వహించారు.మహిళలకు కబడ్డీ, షటిల్, రన్నింగ్, పురుషులకు వాలీబాల్,రన్నింగ్, షటిల్ నిర్వహించి విజేతలకు ప్రథమ,ద్వితీయ బహుమతులతో పాటు మెడల్స్, సర్టిఫికెట్ మరియు క్రీడా సామాగ్రిలు అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడల్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తూ క్రీడాకారులను గుర్తించాలని కోరారు. ఈ క్రీడా పోటీలను భద్రాద్రి యువసేన వాలంటరీ సర్వీస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బానోత్ వెంకట్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ఓలంపిక్ అస్సోసియేషన్ జిల్లా అధ్యక్షులు గంగిరెడ్డి యుగేందర్ రెడ్డి , జె అబ్రహం , భద్రాద్రి యువ సేన ఫౌండర్ భూక్యా వెంకటేశ్వర రావ్ ,ఎ వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఏకెనామిక్స్ ప్రొఫెసర్ , పి శ్రీనివాస్ రావ్ కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించాలి:డిఇఓ బిక్షపతి

వేములపల్లి సీకే న్యూస్ ఫిబ్రవరి 06:విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాదించేందుకు కృషి చేయాలని డిఇఓ బి.బిక్షపతి అన్నారు.గురువారం మండలం కేంద్రంలోని మోడల్ స్కూల్, హాస్టల్ ను సందర్శించారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయులు,హాస్టల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మాట్లాడుతూ 10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలు దగ్గర పడుతున్నందున విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు.ఆరుగురు విద్యార్థులకు ఒక టీచర్ ను కేటాయించి ప్రిపరేషన్ చేయాలన్నారు.మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు.విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని,ఆహార విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీరి వెంట ఎంఈఓ భూక్యా లక్ష్మణ్ నాయక్,మోడల్ స్కూల్ సిబ్బంది ఉన్నారు.

సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ క్యాంపు నందు యోగా తరగతులు...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, భద్రాచలం సి ఆర్ పి ఎఫ్ 141 బెటాలియన్ క్యాంప్ లో యోగ గురువైనటువంటి జీ వినయ్ నేపథ్యంలో రెండు రోజులు యోగ శిక్షణ తరగతులు నిర్వహించారు మొదటి రోజు భాగంగా ప్రాణాయమం, ధాన్యం, సంకల్పన ప్రదర్శనలతో సుదీర్ఘ అభ్యాసన ,భంగిమలు శ్వాస పద్ధతులు ప్రశాంతత వంటి ఆసనాలు అభ్యసచడం చేశారు. ఈ అభ్యాసనంలో పాఠశాల విద్యార్థులు పట్టణ ప్రముఖులు 141 అధికారులు. ఫోర్స్ సిబ్బంది. వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఉదయం సూర్యోదయం కంటే ముందుగా నిద్రలేచి యోగ చేయడం వల్ల మానవుడికి ఎంతో ఆరోగ్యదయం అని యోగ గురువైనటువంటి వినయ్ తెలపడం జరిగింది. 141 సి ఆర్ పి ఎఫ్ బెటాలియన్ అధికారులు. మరిన్ని మంచి కార్యకలాపాలు ఇలాగే జరపాలని యోగ ఆసనాలు వేయడం వల్ల ఎంతో ఉల్లాసంగా ఉందని విద్యార్థులు, పట్టణ ప్రముఖులు సి ఆర్ పి ఎఫ్ అధికారులు తెలిపారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం.

- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.
- బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆటలు మనోధైర్యంతో పాటు శరీర దృఢత్వం కూడా ఉంటుందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. ఈ నెల 9 వరకు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జరగనున్న సుధాకర్ రెడ్డి మెమోరియల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... ఇంటరనేషనల్ బ్యాట్మింటన్ కోచ్ స్వర్గీయ గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ పేరిట వరుసగా పదో రాష్ట్ర స్థాయి బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోటీలను నిర్వహిస్తున్న సావిత్రి సుధాకర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాడ్మింటన్ పోటీల నిర్వాహకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాల లను వంచించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం....

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, భద్రాచలం ఏఎంసి కాలనీ నందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పాల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ.... మాలలు కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకొని ఓట్లు వేస్తే వంచించిందని,అదే ఓట్లు బిఆర్ఎస్ పార్టీ కి వేసి ఉంటే కెసిఆర్ వర్గీకరణ చేసేటోడు కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నే నమ్ముకున్న మాలలకి మంచి పనిష్మెంట్ ఇచ్చింది అని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీ ని నమ్మి ఓట్లేసినందుకు మాలలను నమ్మక ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. గతంలో మాలలని మోసం చేయాలని చూసిన చంద్రబాబునాయుడు కి ఏ గతి బట్టిందో తెలంగాణ రాష్ట్రంలో భట్టి విక్రమార్క కు, రేవంత్ రెడ్డి కూడా అదే గతి పట్టి పదవిలో లేకుండా పోతారని, మాలల ఉసురు తగిలి కాల గర్భంలో కలిసి పోతారని అన్నారు. మాలల్ని కష్ట పెట్టిన ఏ పార్టీ కూడా స్థిరంగా లేదని, మాలల జోలికి వచ్చిన పార్టీ లకు మా మాల ల ఓటు ద్వారా కసి తీసుకుంటామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇచ్చి పది సంవత్సరాలు తెలంగాణలో అధికారం లో లేకుండా పోయిందని, ఎస్ సి ల వర్గీకరణ చేసి అసలు నామరూపాలు లేకుండా పోతుందని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశం లో మాల మహానాడు నాయకులు జయరాజు, కనకరాజు, దశమ్ బాబు, శాంత్ రాజు, యేసు, శివ ,బర్ల రామకృష్ణ, శ్యామ్, నాని,జిమ్మి, సామెల్ రాజ్ మరియు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దమ్మగుడి లో వైభవంగా శ్రీ శివాలయ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభం...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన మరియు అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభి షేక మహోత్సవములు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీ కుమారిచే ప్రారంభించబడినవి. తేది: 06.02.2025 గురువారం నుండి 10.02.2025 సోమవారం వరకు ప్రతిష్టా మహోత్సవములు అత్యంత వైభవోపేతముగా నిర్వహించబడును. ఈ కార్యక్రమము లో భాగంగా మంగళవాయిద్యముల తో మంగళతోరణాలంకరణ, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, పంచగవ్యప్రాశన, దీక్షాధారణ రక్షాబంధనము, గోపూజ, అఖండదీపారాధన సాయంత్రం వాస్తుక్షేత్రపాలక, యోగిని, వనగ్రహపూర్వ సర్వతో భద్రమండపా రాధన, మృత్తికా సంగ్రహనం, అంకురారోహణ, వాస్తుహోమం, వాస్తు పర్యాగ్నాకరణ, నిరాజన మంత్రపుష్పం చత్వుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియం జరిగినవి. ఇట్టి ఉత్సవములు ఖమ్మంకు చెందిన బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోష్ శర్మ ఆధ్వర్యంలో 20 మంది ఋత్విక్కులచే మరియు దేవస్థాన అర్చకులచే నిర్వహించ బడుచున్నవి. "ఈ సందర్భంగా 100 మంది మహిళ భక్తులు పాత పాల్వంచ నుండి కాలినడకగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించినారు. అదేవిధంగా శుక్రవారం "గణవతి పూజ, అగ్నిమధనము, అగ్నిప్రతిష్టా, షాట్సత్రం మూలమంత హోమములు 10-30 ని?లకు ప్రతిష్టా మూర్తులకు జలాధివాసము కలదు కావున భక్తులు పసుపు బట్టలతో నీళ్ళ బిందెలతో ఊరేగింపునకు రాగలరు.

ఉత్సవములను పురస్కరించుకొని దేవాలయమును పూలదండలతో, అరటి, కొబ్బరి మట్టలతో మరియు విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించనైనది. అలాగే అమ్మవారిని కూడా వివిధ రకాల పూలదండల తో, తోమాలతో అలంకరించనైనది. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయనైనది.

కామ్రేడ్ ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలి...

సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.

పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఐలయ్య సంతాప సభ.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, అమరజీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. కామ్రేడ్ కాసాని ఐలయ్య సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్షేత్ర స్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలు, కార్మికులు,ఉద్యోగులు రైతాంగం సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల ను కాపాడే విధంగా బడ్జెట్ను రూపొందించారని ప్రజా ప్రయోజనాలను విస్మరించారని అన్నారు. ఈ బడ్జెట్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించే మార్గం చూపలేదని అన్నారు. ఇది ఎన్నికల బడ్జెట్ లా ఉన్నదని ఎన్నికలు జరగబోయే ఢిల్లీ, బీహార్ రాష్ట్రాల కు ఎక్కువ నిధులు కేటాయించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నిధులు కేటాయించకుండా మోసగించారని అన్నారు. తెలంగాణ నుండి 8 మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న నిధులు రాబట్ట లేకపోయారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు పెంచుతూ కేంద్రం ఆమోదించిందని ఇది ఈ ప్రాంతానికి తీవ్ర నష్టమని అన్నారు. భద్రాచలం కు బిజెపి తీవ్ర ద్రోహం చేస్తుందని దుయ్యబట్టారు. రానున్న కాలంలో అమర జీవి కామ్రేడ్ కాసాని ఐలయ్య గారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, కే బ్రహ్మచారి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సీనియర్ నాయకులు బిబిజి తిలక్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, జీవనజ్యోతి, డి రాఘవయ్య, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్, సిహెచ్ మాధవరావు, ఎస్ డి ఫిరోజ్, తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ కి బిగ్ షాక్

మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్,ఫిబ్రవరి 6, పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల.రమణ మరియు పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆధ్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సూర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా, హైమత్ షేక్, పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్, షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

స్కూటో టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట్ రాజయ్య గెలిపించండి.

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 6, స్కూటో టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రొఫెసర్ వెంకట రాజయ్యను గెలిపించాలని స్కూటో జేఏసీ జిల్లా కన్వీనర్ టిఆర్ సింగరేణి డిప్యూటీ మేనేజర్ సునీల్ కోరారు. ఈ సందర్భంగా గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.నల్గొండ వరంగల్ ఖమ్మం టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా స్కూల్స్ కాలేజెస్ యూనివర్సిటీస్ టీచర్స్ ఆర్గనైజేషన్(స్కూటో) జేఏసీ ప్రకటించిందని, జేఏసీ ప్రతినిధులు జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ సింహాద్రి, ప్రొఫెసర్ మురళి మనోహర్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు, ప్రొఫెసర్ గడ్డం మల్లేశం, రాజకీయ జేఏసీ కన్వీనర్ కోల జనార్ధన్ మద్దతుగా రావడం సంతోషంగా ఉందని అన్నారు. సేవ్ కాన్స్టిట్యూషన్, సేవ్ డెమోక్రసీ, సేవ్ గవర్నమెంట్ ఎడ్యుకేషన్ అనే నినాదంతో ముందుకు వెళుతున్నారాని తెలిపారు. అందులో భాగంగానే నాలుగు దశాబ్దాలుగా విద్యారంగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తున్నారని చెప్పారు. భవిష్యత్తులో విద్యారంగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు ఆయన ముందుకు వెళు తునన్నారని అన్నారు. ఉపాధ్యాయునిగా సామాజిక రాజకీయ ఉద్యమకారునిగా రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించిన ఉద్యమ నేపథ్యం

ఉన్న మూడు జిల్లాల ఉపాధ్యాయులకు సుపరిచితుడుగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ వెంకట్ రాజయ్యకు నిలబడి ఒక్క అవకాశం ఇచ్చి టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాసనమండలికి పంపిస్తే మీ పక్షాన పోరాటం చేస్తూ అనేక సమస్యలపై మండలిలో గళం విప్పుతానని తెలిపారు.

మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా కబడ్డీ పోటీల ప్రారంభం

వేములపల్లి సీకే న్యూస్ ఫిబ్రవరి6: నల్గొండ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను వేములపల్లి మండల కేంద్రంలో గురువారం వేములపల్లి స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్ సింగ్ ప్రారంభించారు ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతు ఈయొక్క పోటీలలో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి5000,ద్వితీయ బహుమతి2500,తృతీయ బహుమతి1500ఇవ్వడం జరుగుతుందని అన్నారు రాష్ట్రంలో యువత చెడు వ్యాసనాలకు బానిసలుగా మారి పెడదోవ పట్టకుండ ఇలాంటి కార్యమాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తీసుకున్నట్లు అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు

మహాత్మా జ్యోతి బాపులే బీసీ గురుకుల బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ.

చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 06, పాల్వంచ మహాత్మ జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల విద్యాలయం ను గురువారం రాత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం వంటగదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. అనంతరం ఆమె తరగతి గదులకు ప్రవేశించి స్టడీ అవర్ లో విద్యార్థులు చదువుతున్న తీరును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఉపయోగించుకునే టాయిలెట్స్ ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పరిశుభ్రమైన తాగునీటిని, నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇందిరా మరియు విద్యాలయ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 గోల్డ్ మెడల్ సాధించిన అనురాధా రెడ్డి ని అభినందించిన :ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల ఫిబ్రవరి 6 సీ కే న్యూస్ :కర్లపాలెం మండలం యాట్రావారిపాలెం గ్రామానికి చెందిన పిట్టు సుబ్బారెడ్డి - నాగలక్ష్మి కుమార్తె అనురాధా రెడ్డి నేపాల్ ఇట్ హర్ లో జరిగిన సెకెండ్ ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ 2025 ఇండియా టీం నేపాల్ టీం మీద గోల్డ్ మెడల్ సంపాదించిన సందర్భంగా అభినందించిన కర్లపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనురాధ రెడ్డిని అభినందించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు రూపానందరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు.

5 లక్షల మంది గులాబీ

హైదరాబాద్, ఫిబ్రవరి 6, : ఎర్రవెల్లి ఫాంహౌస్ కు ఇటీవల జనగామ బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు వచ్చినప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రదర్శించిన ఉత్సాహమిది. అధికారం కోల్పోయాక ఇలాంటి స్టేట్‌మెంట్లు వివిధ సందర్భాల్లో ఇచ్చారు కేసీఆర్. ఇదిగో వస్తున్నా.. అదిగో వస్తున్నా అంటూ గత ఏడాది కాలంగా ఫామ్ హౌస్‌లో నుంచి ప్రకటనలు గుప్పించి కేడర్‌లో ఉత్సాహాన్ని నింపడానికి ప్రయత్నిస్తూనే ఉన్నారు. ఆయన బయటకు రాకపోయినా కేటీఆర్, హరీశ్ రావులు ప్రజల్లో ఉంటూ పార్టీ నేతలకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేస్తున్నా.. వారి మాటలను పట్టించుకోని కొందరు నేతలు ఆ పార్టీని వీడుతున్నారు. ఇలా.. బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.ఆ క్రమంలో అధికారం కోల్పోతే ఇక ప్రజలతో, పార్టీతో పనిలేదా అని గులాబీ శ్రేణులే కేసీఆర్‌పై చిర్రుబుర్రు లాడుతున్నాయి. కనీసం అసెంబ్లీకి కూడా హాజరుకాకపోతుండటంతో ఇక కేసీఆర్ పనైపోయింది. రాజకీయాల్లో యాక్టివ్ కావటం కష్టమేనన్న అభిప్రాయానికి ఆ పార్టీ నేతలు వస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఫిబ్రవరి చివరి వారంలో భారీ బహిరంగ సభ పెడతామని ప్రకటించారు. దానికైనా కేసీఆర్ కట్టుబడి ఉంటారా లేదా అని బీఆర్ఎస్ శ్రేణులు చర్చించుకుంటున్నాయి. అయితే వారి అనుమానాలు పటాపంచలు చేస్తూ గులాబీబాస్ నిజంగానే ఫాంహౌస్ నుంచి బయటకు వచ్చే పనిలో పడ్డారంట.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం కోల్పోయాక తొలిసారి ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టబోతున్నట్లు పార్టీ వర్గాలు నమ్మకంగా చెప్తున్నాయి. ఏడాది పాలన తర్వాత కాంగ్రెస్ సర్కారు పాలనా వైఫల్యాలపై నిలదీసేందుకు ఆయన బయటకు వస్తున్నారంట. బహిరంగసభను తాను ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్‌లోనే నిర్వహించాలని కేసీఆర్ ఫిక్స్ అయ్యారంట. అందుకు తగిన ప్రాంగణం చూడాలని పార్టీ శ్రేణులకు ఆదిశించినట్టు తెలుస్తుంది.అధికారం కోల్పోయాక మాజీ ముఖ్యమంత్రి పాల్గొననున్న గజ్వేలు బహిరంగ సభకు 5 లక్షల మందిని సమీకరించాలి గులాబీపార్టీ టార్గెట్‌గా పెట్టుకుందంట. మెదక్ జిల్లాలోని గజ్వేలు నియోజకవర్గంలో అంతమంది పట్టే సభా స్థలి కోసం పార్టీ వర్గాలు అన్వేషిస్తున్నాయంట. ఇక గజ్వేలులోనే సభ పెట్టడానికి కారణముందంటున్నారు. 5 లక్షల మందిని సభకు తరలించడం అంటే వ్యయప్రయాసలతో కూడిన వ్యవహారమే. అదీ ఎలాంటి పొలిటికల్ హడావుడి లేని

తరుణంలో అంత మందిని సమీకరించాలంటే తడిసిమోపెడవుతుంది.వేరే చోట ఎక్కడైనా సభ పెడితే జనసమీకరణ కష్ట సాధ్యమవుతుంది కాబట్టి గజ్వేలునే సెలెక్ట్ చేశారంట. గజ్వేలు ఎమ్మెల్యేగా కేసీఆర్ మూడో సారి ప్రాతినిధ్యం వహిస్తున్నారు, అది కాక గజ్వేలుని ఆనుకొని ఉన్ని సిద్దిపేట ఎమ్మెల్యేగా మాజీ మంత్రి హరీష్‌రావు ఉన్నారు. దాంతో మామాఅల్లుళ్లు ప్రాతినిధ్యం వహిస్తున్న సెగ్మెంట్ల నుంచే మెజార్టీ జనాన్ని సమీకరిస్తే .. మిగిలిన ప్రాంతాల నేతలు అటు ఇటుగా వ్యవహరించినా పెద్దగా ఫరక్ పడదన్న ముందుచూపుతోనే గజ్వేలును ఎంపిక చేశారంటఅందుకు అనుగుణంగానే సభ నిర్వహణకు గులాబీ పార్టీ కసరత్తు చేస్తోందట. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనా వైఫల్యమే అజెండాగా ఈ సభను నిర్వహించాలని కారు పార్టీ భావిస్తోంది. ఇటీవల ఫాంహౌస్‌లో మాట్లాడినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం తీరును తాను ఇన్ని రోజులు మౌనంగా, గంభీరంగా చూస్తున్నానని.. తాను కొడితే మామూలుగా ఉండదని, గట్టిగా కొట్టడం తనకున్న అలవాటని డైలాగ్ వేశారు. తాను పదేళ్లు అధికారంలో ఉండి కూడా పూర్తి చేయలేని ప్రాజెక్టుల గురించి వదిలేసి సంగమేశ్వర, బసవేశ్వర పనులు ఆగిపోయాయన్నారు. ూఒఃఅ, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, కూలిన కాళేశ్వరం గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారు.

దాంతో గజ్వేలు సభలో ఆయన ఏ సబ్జెక్టులపై ఫోకస్ పెడతారన్నది ఆసక్తి రేపుతోంది.అదలా ఉంటే ఉన్నట్టుండి కేసీఆర్ బయటకు రావడం. బహిరంగ సభ పెడతాను అనడం వెనక ఉన్న వ్యూహం ఏంటన్నది చర్చనీయాంశంగా మారింది. ఓవైపు పార్టీ ముఖ్యనేతలను కేసులు వెంటాడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవకతవకలు, విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలకు సంబంధించి కేసీఆర్‌కు ఉచ్చు బిగుసుకునే పరిస్థితి కనిపిస్తుంది ? ఇప్పటికే ఫార్ములా ఈ రేస్ కేసులో కేటీఆర్‌పై అభియోగాలు నమోదయ్యాయి. ఢిల్లీ లిక్కర్ కేసు విచారణలో ఉండగానే.. మరో లిక్కర్ స్కామ్‌లో కవిత పేరు వినిపిస్తుంది.. కేరళలో మద్యం కుంభకోణంలో సైతం కవిత ప్రమేయం ఉందని కేరళ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు.పార్టీని నడిపిస్తున్న ముఖ్యనేతలు కేసులు, ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దాంతో అసలే వరుస ఓటముల భారంతో కుంగి పోతున్న కారు పార్టీ క్యాడర్ మరింత ఢీలా పడిపోతుంది. మరోవైపు బ్రేకులు లేకుండా కొనసాగుతున్న వలసలు కార్యకర్తలను మరింత గందరగోళంలోకి నెడుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువైనా ఆశ్చర్యపోనవసరం లేదంటున్నారు. అది దృష్టిలో పెట్టుకునే కేసీఆర్ కాస్త లేట్ అయినా యాక్టివ్ అవ్వాలని చూస్తున్నారంట. పార్టీ లీడర్స్‌ను, క్యాడర్‌ను యాక్టివ్ చేయడానికే కేసీఆర్ బహిరంగసభ ప్లాన్ అనే చర్చ నడుస్తోంది. ఎలాగైనా సరే బహిరంగ సభను సక్సెస్ చేసి పార్టీ శ్రేణుల్లో భరోసా నింపాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారంట. మరి చూడాలి గజ్వేలు సభతో ఆయనేం సాధిస్తారో?

రేషన్ కార్డులకు నిబంధనల కిరికిరి

హైదరాబాద్, ఫిబ్రవరి 6, : తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.తెలంగాణలో గత పదేళ్లుగా రేషన్ కార్డులు జారీ చేయకపోవడంతో...కొత్త రేషన్ కార్డులకు భారీగా అప్లికేషన్లు వస్తున్నాయి. కొత్తగా పెళ్లైన జంటలు రేషన్ కార్డుల కోసం అప్లై చేసుకుంటున్నారు. పిల్లల పేర్లు జోడింపు, మరణించిన వారి పేర్లు తొలగింపు..ఇలా రేషన్ కార్డులో మార్పు చేర్పుల కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణతో పాటు జారీ ప్రక్రియ ప్రారంభించింది. జనవరి 26న మండలానికి ఒక గ్రామం చొప్పున కొత్త రేషన్ కార్డులు జారీ చేశారు. ఇక కొత్త రేషన్ కార్డులకు మార్గం సుగుమం అయ్యిందని దరఖాస్తుదారులు భావించారు. అయితే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం కాకపోవడం, కొత్త నిబంధనలతో అర్జీదారుల్లో మళ్లీ ఆందోళన మొదలైంది.కొత్త రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వం నూతన నిబంధనలను అమలులోకి తెచ్చింది. 360 డిగ్రీ సాఫ్ట్వేర్ తో రేషన్ కార్డులకు అప్లై చేసుకున్న వారి ఆదాయ వివరాలను ఆధార్ కార్డు సాయంతో స్కాన్ చేస్తున్నారు. దీంతో దరఖాస్తుల ఆదాయ వివరాలు, వారికి కారు ఉన్నా, ప్లాట్లు, ఇళ్లు ఉన్నా స్పష్టంగా తెలుస్తుంది.

ఎక్కువ ఆదాయ వనరులు ఉన్న వారి దరఖాస్తులను అధికారులు తిరస్కరణ జాబితాలో పెడుతున్నారు. పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు... ఆదాయ లెక్కింపు విధానాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు మార్చి అందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇటీవల మండలానికి ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా వంటి పథకాలు అమలుచేశారు. కొత్త కార్డులు పొందిన వారికి వచ్చే నెల నుంచి రేషన్ దుకాణాల్లో బియ్యం, ఇతర సరకులు పంపిణీ చేయనున్నారు. పదేళ్ల నుంచి కొత్త కార్డులు, మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ప్రజాపాలన, కుటుంబ సర్వేలో అనేక మంది కొత్త కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా కార్డుల కోసం నిరీక్షిస్తున్నారు. అయితే ప్రభుత్వం ఎంత మందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తుందోనన్న ఆందోళన ప్రజల్లో వ్యక్తం అవుతోంది.

కులగణనలో శాస్త్రీయత ఎక్కడ

హైదరాబాద్, ఫిబ్రవరి 6, :మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు ఫోన్ చేశారని.. మళ్లీ కలిసి పని చేయాలని పిలిచారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ ప్రచారంపై ఈటల రాజేందర్ స్పందిస్తూ.. ఫుల్ క్లారిటీ ఇచ్చారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని ఈటల తీవ్రంగా ఖండించారు. కేసీఆర్ తనకు ఫోన్ చేసి పిలిచారంటూ చక్కర్లు కొడుతున్న వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు. తానంటే గిట్టని వారు.. సోషల్ మీడియాలో ఉండే కొందరు సైకోలు, శాడిస్టులు మాత్రమే ఇలాంటి ప్రచారం చేస్తున్నారని ఈటల ఘాటుగా స్పందించారు. ఇందులో ఎలాంటి నిజం లేదని ఈటల రాజేందర్ ఖండించారు.తాను చాలా కాలంగా బీఆర్ఎస్, కేసీఆర్ విషయంలో తన స్పష్టమైన అభిప్రాయాన్ని చెబుతూనే ఉన్నప్పటికీ.. కొంతమంది కావాలనే పనిగట్టుకుని మరీ.. తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇది పూర్తిగా బాధ్యత లేని వ్యక్తుల శాడిజమని అభిప్రాయపడ్డారు. తనపై ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేసేవారిపైనే త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటనని ఈటల రాజేందర్ హెచ్చరించారు.ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈటల రాజేందర్.. కీలక విషయాలు వెల్లడించారు.

మళ్లీ కేసీఆర్ పిలిస్తే వెళ్తారా అంటూ.. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు ఈటల తనదైన శైలిలో స్పందించారు. తామంతా బాధ్యత ఉన్న రాజకీయ నేతలుగా చెప్పుకొచ్చిన ఈటల.. ఇదేమీ పిల్లల ఆట కాదన్నారు. వాళ్ల పార్టీ వాళ్లది, తమ పార్టీ తమదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావటమే తన లక్ష్యమని ఈటల స్పష్టం చేశారు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రోజులో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో సరైన సమాచారం లేదని పేర్కొన్న ఈటల రాజేందర్.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్ జరిపిన కులగణనలో కూడా శాస్త్రీయత లేదంటూ విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే బీసీ-ఈ గ్రూప్ తీసుకొచ్చారన్నది తప్పుడు వాదన అని.. నిజానికి ఆతకుముందే కొన్ని ముస్లిం కులాలు బీసీ-బీ గ్రూప్‌లో ఉన్నాయని ఈటల వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిష్పక్షపాత దృష్టి, చిత్తశుద్ధి, సరైన ప్రణాళిక ఏమీ లేదన్నారు.ఒక కమిషన్ ఏర్పాటు చేసి.. దానికి చట్టబద్ధత కల్పించి, రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న కులాలను గుర్తించాకే జనగణన చేయాలని ఈటల రాజేందర్ సూచించారు. ఇలాంటివేవీ చేయకుండా కులగణన పేరిట ప్రజలను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. అవగాహన లేనివారు డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఇది ప్రజలకు ఎటువంటి మేలు చేసే కార్యక్రమం కాదని ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు.

ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకల్లో ఫిల్మ్ ఛాంబర్ నుంచి అవార్డులు

హైదరాబాద్ ఫిబ్రవరి 6: తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో తెలుగు సినిమా దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఛాంబర్ నుంచి అవార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకల్లోనే అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం ఇచ్చే అవార్డులతోపాటు ఫిల్మ్ ఛాంబర్ నుంచి అవార్డులు ఉంటాయని వివరించింది. తెలుగు సినిమా పుట్టిన రోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని తెలిపింది. తెలుగు సినిమా పుట్టినరోజు జెండా రూపకల్పన బాధ్యతను పరిచూరి గోపాలకృష్ణకు ఫిల్మ్ ఛాంబర్ అప్పగించింది.రాజకీయాల కంటే సినిమా వాళ్లకే ఆదరణ ఎక్కువ నటుడు మాజీ ఎంపి మురళీ మోహన్ తెలిపారు. రాజకీయ నేతలకు పదవీకాలం పూర్తయితే ప్రజల్లో ఆదరణ ఉండదన్నారు. మద్రాసులో ఉన్నప్పుడు తాము సినిమా కులమని గర్వంగా చెప్పుకునే వాళ్లమన్నారు.ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు మురళీమోహన్, రచయిత పరిచూరి గోపాలకృష్ణ, ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు భరత్ భూషణ్, సెక్రటరీ ప్రసన్న కుమార్, దర్శకులు సంఘం అధ్యక్షులు వీర శంకర్, రచయిత జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ తదితరులు హాజరయ్యారు.

తండేల్ పై వివాదం

విశాఖపట్నం : ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధంగా ఉన్న తండేల్ మూవీ మరో వివాదం చుట్టుకుంది.మత్స్యకారుల జీవితం ఆధారంగా మూవీ తెరకెక్కబోతున్న సమయంలో కల్పితాలను చిత్రీకరించి మత్స్యకారుల మనోభావాలను దెబ్బతీశారంటూ విశాఖలో మత్స్యకారులు నిరసనకు దిగారు.యూత్ ఫుల్ లవ్ స్టోరీగా చిత్ర నిర్మాణం పూర్తి చేసుకున్న మూవీలో వాస్తవాలను కాకుండా కల్పితాలను చూపించేలా మూవీ యూనిట్ ప్రయత్నించిందని,దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు మత్స్యకార నాయుడు జానకిరాం మండిపడ్డారు.మూవీని తిలకించిన అనంతరం దీనిపై మరోసారి స్పందిస్తామని,చిత్ర నిర్మాణ సంస్థలు వాస్తవాలను చూపించాలని,కానీ కమర్షియల్ హిట్ కోసం మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించకూడదని అన్నారు.

ఏఆర్ ఎస్సై ఆత్మహత్య

ములుగు : ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పస్రాలో ఏఆర్ ఎస్సై స్వర్ణపాక లక్ష్మి నర్సు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం తను ఉండే నివాసంలోనే ఉరి వేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్లో ఏఆర్ ఎస్సైగా పనిచేస్తున్న స్వర్ణపాక లక్ష్మి నర్సు స్వస్థలం అదే జిల్లా ఇల్లందు మండలం మాణిక్యపురం.మృతుడి భార్య సునీత గోవిందరావుపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ కలహాల నేపథ్యంలోనే ఆత్మహత్యకు పాల్పడినట్లు బంధువులు చెబుతున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అసెంబ్లీకి రాను... ఏం చేసుకుంటారో చేసుకోండి

విజయవాడ, ఫిబ్రవరి 6, : కూటమి ప్రభుత్వం హయాంలో అప్పులు పెరుగుతున్నాయే తప్ప ప్రజలకు జరిగిన మేలు ఏం లేదని చెబుతూ ప్రెస్‌మీట్ పెట్టిన జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు చేస్తున్న అప్పులు, తప్పులు కారణంగా రాష్ట్రం ప్రతిష్ట దిగజారుతుందని అన్నారు. ఈ అప్పులతో తన సంపద పెంచుకుంటున్న చంద్రబాబు ప్రజలను గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇలాంటి వ్యక్తికి మళ్లీ ప్రజలు ఎందుకు ఓటు వేస్తారని ప్రశ్నించారు. అందుకే తాము అధికారంలోకి వస్తున్నామని చెప్పానని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేకపోయానని ఈసారి కచ్చితంగా కార్యకర్తలనను పట్టించుకుంటామని జగన్ హామీ ఇచ్చారు. వారిని చంద్రబాబు పెడుతున్న బాధలు చూసిన తర్వాత అండగా ఉండాలని నిర్ణయించామన్నారు. ఎలాంటి తప్పులు లేకపోయిన వారిపై కేసులు పెట్టి జైల్లో పెడుతున్న వారితో కార్యకర్తలకు సెల్యూట్ చేయించడంలో తప్పేముందని ప్రశ్నించారు. అలా చేయకుండా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మధ్య కాలంలో పార్టీ మారుతున్న వారిపై అడిగిన ప్రశ్నకు జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సాయి రెడ్డి కావచ్చు వెళ్లిపోయిన వాళ్లు కావచ్చు. వెళ్లబోయే వాళ్లు కావచ్చు. ఎవరికైనా వ్యక్తిత్వం ముఖ్యమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరింపులు, ప్రలోభాలు కామన్‌గా ఉంటాయని వాటికి నిలబడిన వాళ్లనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని అన్నారు. అలా కాకుండా వాటికి భయపడి వెళ్లిపోయిన వాళ్లను పట్టించుకోరని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓపిక అవసరమని అన్నారు జగన్. ఇలా దేనికో ఒకదానికి లొంగిపోయి పార్టీలు వీడితే గౌరవం ఉంటుందా అని ప్రశ్నించారు. క్యారెక్టర్, క్రెడిబిలిటీ ఉండాలని అన్నారు. ఐదేళ్లు కళ్లు మూసుకుంటే గడిచిపోతాయని తర్వాత మంచి రోజులు వస్తాయన్నారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం పోతుందని ధీమా వ్యక్తం చేశారు.

అసెంబ్లీకి వెళ్లకపోతే ఏం చేసుకుంటారో చేసుకోండి

అసెంబ్లీలో ఉన్నవి రెండు పార్టీలేనని ఒకటి అధికార పక్షం రెండోది ప్రతిపక్షం. ప్రతిపక్షంలో ఉన్నది ఒకటే పార్టీ. అలాంటి పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడానికి ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు జగన్. ఈ వివాదం కోర్టులో ఉందని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చినా స్పందించడం లేదని అన్నారు. ముందు ఆయన స్పందిస్తే తమ నిర్ణయం చెబుతామని అన్నారు. సభలో తగినంత సమయం ఇవ్వబోరని అందుకే వెళ్లడం లేదని అన్నారు. ప్రెస్‌మీట్‌లో కావాల్సినంత టైం ఉన్నది కాబట్టే పూర్తి వివరాలు ప్రజల ముందు ఉంచామని అన్నారు. 9 నెలల పాటు జరిగిన తప్పులు ప్రజల ముందు ఉంచామని వాటిపై అటు నుంచి సమాధానం చెప్పాలని అన్నారు. ఇలాంటి అంశాలపై చర్చలు జరగాలంటే ఎదురెదురుగా ఉంటేనే సాధ్యం అవుతుందని అనుకోవద్దని అన్నార జగన్. అసెంబ్లీకి వెళ్లకపోతే వేటు వేస్తారు కదా అన్న మాటకు ఏం చేసుకుంటారో చేసుకోమని అన్నారు జగన్. తాము అసెంబ్లీని బహిష్కరించడం లేదని వాళ్లే రావద్దని చెబుతున్నారని కొత్త పాయింట్ తీసుకొచ్చారు.

దారిలో పెట్టాల్సిందే పోయి ఉపాధ్యాయులు దారి తప్పి కామకీచకులుగా మారారు

ఎనిమిదో తరగతి విద్యార్థినిపై టీచర్లు అత్యాచారం

చెన్నై ఫిబ్రవరి 6: : తప్పు దారిపట్టిన విద్యార్థులను సరైన దారిలో పెట్టాల్సిందే పోయి ఓ ఉపాధ్యాయులు దారి తప్పి కామకీచకులుగా మారారు. విద్యాబుద్ధులు నేర్పి భావి పౌరులను ఉత్తములుగా తీర్చిదిద్దాల్సిన గురువులు దారి తప్పారు. ఎనిమిదో తరగతి విద్యార్థినిపై టీచర్లు అత్యాచారం చేశారు. దీంతో బాలిక గర్భం దాల్చింది. ఈ సంఘటన తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? కృష్ణగిరి మండలంలోని ఓ గ్రామంలో 13 ఏళ్ల బాలిక ఎనిమిదో తరగతి చదువుతోంది. అదే పాఠశాలలో చదువుచెబుతున్న ముగ్గురు ఉపాధ్యాయులు బాలికపై కన్నేశారు. ముగ్గురు ఉపాధ్యాయులు బాలికపై అత్యాచారం చేశారు.తరువాత బాలిక నెల రోజుల నుంచి బడికి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు వాళ్ల ఇంటికి వెళ్లాడు. తన కూతురు గర్భం దాల్చిందని తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడికి చెప్పడంతో షాక్‌కు గురయ్యాడు. అబార్షన్ చేయించడానికవ వెళ్తున్నామని చెప్పాడు. వెంటనే ప్రధానోపాధ్యాయుడు బాలల భద్రతా అధికారులకు సమాచారం ఇచ్చాడు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

వ్యవస్థలలో పెరుగుతున్న లేకితనం

లంచం ఇవ్వండయ్యా.. దాని వల్ల కాని పని అంటూ మన దేశంలో ఉండదు..” అతడు సినిమాలో సిబిఐ అధికారి ఆంజనేయ ప్రసాద్ తన సిబ్బందికి చేసే సూచన. ఆ సినిమాలో బ్యాంకులో పని కోసం సిబిఐ అధికారులు లంచాలు ఇస్తారు. అది చూసేందుకు విచిత్రంగా ఉన్నప్పటికీ.. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే.. అది అంత విచిత్రంగా కనిపించదు. ఉదయాన్నే పేపర్ తిరిగేస్తుండగా.. నాక్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ అడ్డదారులు తొక్కింది.. నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపింది.. ఈ విషయం సిబిఐ అధికారులతో తెలియడంతో వారు రంగంలోకి దిగారు” ఇదీ ఆ వార్త సారాంశం. రేటింగ్ కోసం నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపడం ఉత్తరాది రాష్ట్రాలలో యూనివర్సిటీలు చేస్తుంటాయి. దక్షిణాది రాష్ట్రాలలో తెలుగు రాష్ట్రాలు ఇందులో పోటీ పడుతున్నాయి. ఈ యూనివర్సిటీలు నిర్వహించే వారికి రాజకీయ నేపథ్యం ఉండడం.. రాజకీయాలలో వారు ప్రత్యక్ష సంబంధాన్ని కొనసాగించడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది.. ప్రభుత్వ భూములను ఆక్రమించడం.. చివరికి చెరువులను సైతం వదిలి పెట్టకపోవడం.. అడ్డగోలుగా భవనాలు నిర్మించి విద్యా వ్యాపారం చేయడం.. ప్రభుత్వాలు కూడా వీరికి సహకరించడంతో.. వ్యవస్థ వీరిని ఏమీ చేయలేకపోతోంది. కేఎల్ యూనివర్సిటీలో జరిగిన ఉదంతం వెలుగులోకి వచ్చింది మాత్రమే.. రాని సంఘటనలు చాలానే ఉన్నాయి. సరైన ప్రమాణాలు పాటించకుండానే యూనివర్సిటీలు నిర్వహిస్తున్న వీరు.. నాక్ అధికారులను మచ్చిక చేసుకోవడానికి ఎన్నో మోసాలు చేస్తున్నారు..గుంటూరు జిల్లా తాడేపల్లి వడ్డేశ్వరంలో కేఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ కొనసాగుతోంది. దీనికి రేటింగ్ కోసం నాక్ అధికారులకు ముడుపులు ఇచ్చారట. నాక్ పరిశీలన బృందానికి బంగారు నాణాలు, నగదు, మొబైల్ ఫోన్లు, లాప్ టాప్ లు లంచం గా ఇచ్చారట. ఈ విషయం సిబిఐ అధికారులకు తెలియడంతో దేశవ్యాప్తంగా 20చోట్ల సోదాలు నిర్వహించింది. గుంటూరులో సిబిఐ అధికారులు మెరుపు దాడికి దిగారు. కోనేరు లక్ష్మయ్య యూనివర్సిటీలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. నాక్ రేటింగ్ ఇచ్చే విషయంలో లక్షలాది రూపాయల ముడుపులు చేతులు మారాయి అన్న ఆరోపణలపై ఈ తనిఖీలు కొనసాగాయి. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగినట్లు తెలుస్తోంది. సాధారణంగా విద్యాసంస్థలకు నాక్ గుర్తింపు ఇస్తారు. కొన్ని ప్రైవేటు కాలేజీలకు నాక్ మెరుగైన రేటింగ్స్ ఇచ్చేందుకు భారీగా ముడుపులు తీసుకున్నారన్న ఆరోపణల నేపథ్యంలోనే కేఎల్ యూనివర్సిటీలో సిబిఐ అధికారుల బృందం విస్తృత తనిఖీలు చేపట్టింది. అయితే ఈ ఆరోపణలు నిజమని తేలడంతో వైస్ ఛాన్సలర్ జీవి సారధి వర్మను అరెస్టు చేశారు. అయితే ముడుపులు తీసుకున్న వారిలో నాక్ టీం సభ్యులు ఉండడం ఆందోళన కలిగిస్తోంది.ఒక్క గుంటూరు కాదు.. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఏకకాలంలో సీబీఐ బృందాలు తనిఖీలు చేపట్టాయి. ఇందుకోసం 15 బృందాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది. గుంటూరు వడ్డేశ్వరంలో ఉంది కేఎల్ యూనివర్సిటీ. ఏ++నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ కోసం కేఎల్ యూనివర్సిటీ భారీగా నగదు ముట్ట చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై ఫిర్యాదులు అందడం.. విచారణలో సాక్షాలు దొరకడంతో రెడ్ హ్యాండెడ్ గా వైస్ ఛాన్స్ లర్ ను అరెస్ట్ చేశారు.నాక్ రేటింగ్ గుట్టు రట్టు చేశారు. అయితే వీసీ తో పాటు మరో పదిమందిని సైతం అరెస్టు చేయడం విశేషం. యూనివర్సిటీకి అనుకూలంగా రేటింగ్ ఇవ్వాలని భారీగా ముడుపులు చెల్లించినట్లు సాక్షాలతో సహా తేలింది. ఏకంగా నాక్ టీంకు లంచం ఇచ్చినట్లు సిబిఐ అధికారులు వెల్లడించారు.గుంటూరు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, సంబల్పూర్, భోపాల్, బిలాస్పూర్ వంటి 20చోట్ల ఏకకాలంలో 15 సీబీఐ బృందాలు దాడులు చేసినట్లు తెలుస్తోంది. అక్రిడేటింగ్ వెయిటింగ్ కోసం ఇచ్చిన నగదు, బంగారం, లాప్టాప్ లు, సెల్ఫోన్లను సిబిఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. దాదాపు 37 లక్షల రూపాయల నగదు, విలువైన సెల్ఫోన్లు వంటివి పట్టుబడ్డాయి.నాక్ అక్రిడేటింగ్ రేటింగ్ నకు సంబంధించి దేశవ్యాప్తంగా భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. దీనిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో సిబిఐ స్పందించింది. దేశవ్యాప్తంగా విద్యాసంస్థల కదలికలపై నిఘా పెట్టింది. అటు అక్రిడేటింగ్ ఇచ్చే నాక్ టీం పై సైతం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. ఈ తరుణంలోనే దేశవ్యాప్తంగా జరిపిన తనిఖీల్లో.. భారీగా ముడుపులు అందించేందుకు విద్యాసంస్థలు సిద్ధపడినట్లు తేలింది. మొత్తానికైతే గుంటూరులో సిబిఐ దాడులు సంచలనం కలిగించాయి.ఈ సోదాలలో 37 లక్షల నగదు, 6 లాప్ టాప్ లు, ఒక ఐఫోన్ స్వాధీనం చేసుకున్నారట. కే ఎల్ ఈ ఎఫ్ యూనివర్సిటీ చెందిన జెపి సారధి వర్మ, కోనేరు రాజా, రామకృష్ణ, నాక్ పరిశీలన కమిటీ చైర్మన్ సమరేంద్రనాథ్, పలువురిని సిబిఐ అధికారులు అరెస్ట్ చేశారు.. ఇలాంటి తప్పుడు రేటింగ్స్ తెచ్చుకొని.. లేనిపోని ప్రచారం చేసి.. విద్యార్థుల దగ్గర కేఎల్ యూనివర్సిటీ లక్షలలో ఫీజులు వసూలు చేస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కోట్ల రూపాయల విద్యా వ్యాపారం కావడంతో..నాక్ అధికారులకు లంచాలు ఇవ్వచూపిందని.. సిబిఐ తన అభియోగ పత్రంలో పేర్కొంది. గతంలో ఈ యూనివర్సిటీ పై చాలావరకు ఫిర్యాదులు వచ్చాయి. అయినప్పటికీ యాజమాన్యం వాటిని అత్యంత సమర్థవంతంగా తొక్కి పెట్టింది. మరి ఇప్పుడు సిబిఐ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఏం జరుగుతుందనేది చర్చనీయాంశంగా మారింది.

ప్రొటీన్ ఎక్కువ తీసుకుంటున్నారా..? అయితే ఈ సమస్యలు వస్తాయి.. జాగ్రత్త..!

మానవుని శరీరానికి ప్రోటీన్లు చాలా అవసరం. వీక్ గా ఉన్నప్పుడు కానీ.. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నప్పుడు గానీ డాక్టర్లు ప్రొటీన్లు ఉండే పదార్థాలు వాడాలని సూచిస్తారు. శరీరానికి అవసరమైన సూక్ష్మపోషకాల్లో ప్రోటీన్ ఒకటి. ప్రోటీన్ అమైనో ఆమ్లాలుగా విచ్ఛిన్నం కావడం వల్ల శరీరంలో కండరాల పెరుగుదలకు సహాయపడుతుంది. దీనితో పాటుగా ఇది హార్మోన్లను నియంత్రిస్తుంది. అలాగే న్యూరోట్రాన్స్మిటర్లు, రోగనిరోధక పనితీరుకు కూడా చాలా అవసరమవుతుంది. అయితే ప్రొటీన్లు ఎక్కువగా వాడటం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు వస్తాయో తెలుసుకుందాం. ముఖ్యంగా ప్రొటీన్లు ఎక్కువగా కలిగిన ఆహారం తింటే బరువు తగ్గొచ్చని డాక్టర్లు చెబుతుంటారు. కానీ అలాంటి ఆహారం తిన్నప్పుడు స్వల్పంగా అయితే బరువు తగ్గుతారు.. కానీ భవిష్యత్ లో మళ్లీ బరువు పెరగడానికి ఆస్కారం ఉంటుంది. ఎందుకంటే శరీరంలో కొవ్వువలే ఎక్కువ ప్రోటీన్ నిల్వ ఉండటంతో.. అమైనో ఆమ్లాల పరిణామం పెరుగుతుంది. దీంతో మళ్లీ బరువు పెరిగేందుకు ఛాన్స్ ఉందంటున్నారు ఆరోగ్య నిపుణులు. జంతువులతో వచ్చే ప్రోటీన్ తీసుకుంటూ, ఆహారంలో పండ్లు, కూరగాయలు వంటి ఫైబర్ ఎక్కువగా ఉండే మొక్కల ఆహారాన్ని తీసుకోకపోతే.. మీకు మలబద్ధకం సమస్య వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉబ్బరం వంటి ఇతర జీర్ణ సమస్యలు కూడా వస్తాయి. అంతేకాకుండా ప్రోటీన్లు అధికంగా తీసుకోవడం వల్ల నోటి నుంచి దుర్వాసన వస్తుంది. ముఖ్యంగా కార్బోహైడ్రేట్లను బాగా తగ్గించినప్పుడు వాసన మరింత ఎక్కువవుతుంది. ఫైబర్ లేని పాలు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని ఎక్కువ మొత్తంలో తీసుకుంటుంటే మీకు విరేచనాల సమస్య వచ్చే అవకాశం ఉంది.

అయితే ఒక వ్యక్తి వారి వయస్సు, లింగం, శరీర బరువు, శరీర కూర్పు, శారీరక శ్రమపై ఆధారపడి ఉంటుంది. ఒక వ్యక్తి శారీరక శ్రమలో పాల్గొనకపోతే.. వారు వారి శరీర బరువులో కిలోగ్రాముకు కనీసం 0.8 గ్రాముల ప్రోటీన్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. మీరు రోజులో 1 గంట పాటు వ్యాయామాలు చేస్తే మీ శరీరంలోని 3 కిలోలకు 1.2 నుంచి 1.7 గ్రాముల ప్రోటీన్ ను తీసుకోవాలంటూ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

తిండి విషయంలో ఈ తప్పులు చేయొద్దు!

మానవాళి ఆరోగ్యంపై తిండి అలవాట్ల ప్రభావం

ఆహారపు అలవాట్లు ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయంటున్న పరిశోధకులు

మధ్యాహ్న భోజన విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచన

మానవుల ఆరోగ్యాన్ని ప్రభావితం చేసే అనేక అంశాలలో తిండి అలవాట్లు కూడా ముఖ్యమైనవే. ఆహారపు అలవాట్లు వ్యక్తుల ఆరోగ్యాన్ని నిర్దేశిస్తాయని పరిశోధకులు అంటున్నారు. తిండి విషయంలో చేసే కొన్ని తప్పులు చిన్నవే అయినా దీర్ఘకాలంలో చేటు చేస్తాయని, ప్రమాదకర జబ్బులకు దారితీస్తాయని చెబుతున్నారు. ఆహారం విషయంలో కొన్ని అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా మధ్యాహ్న భోజనం విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అవేంటో చూద్దాం...

ఉదయం అల్పాహారం తినకుండా మధ్యాహ్న భోజనం

పీకల దాకా లాగించడం

తిన్నవెంటనే పనిచేయడం

మంచినీరు తక్కువగా తీసుకోవడం

పిచ్చిపట్టినట్టుగా తినడం

నిర్దిష్ట సమయం అంటూ లేకుండా ఎప్పుడంటే అప్పుడు లంచ్ చేయడం.

మధ్యాహ్న భోజన సమయంలో కనీసం స్నాక్స్ అయినా తీసుకోకపోవడం

లంచ్ లో ఎప్పుడూ జంక్, ప్రాసెస్డ్ ఫుడ్ తినడం

మధ్యాహ్నం భోజనం చేయాల్సిన సమయంలో టీ, కాఫీలు తాగడం

హడావిడిగా తినడం

పోషక విలువలున్న ఆహారానికి లంచ్ లో చోటివ్వకపోవడం

లంచ్ కు ఓ ప్రణాళిక అంటూ లేకపోవడం

మధ్యాహ్న భోజనంలో సమతుల ఆహారం తీసుకోకపోవడం

ఈ అలవాట్లన్నీ అప్పటికప్పుడేమీ ప్రభావం చూపవు, కానీ నిదానంగా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి మొదట్లో వీటి లక్షణాలు ఓ మోస్తరుగానే అనిపించినా, కాలక్రమంలో కోలుకోలేనంతగా నష్టం వాటిల్లుతుంది.

సరైన రీతిలో మధ్యాహ్న భోజనం చేయకపోతే శరీరం తగినంత మోతాదులో కీలక విటమిన్లను, ఖనిజలవణాలను స్వీకరించలేదు. అస్తవ్యస్త భోజన సమయాలు మొదట జీర్ణవ్యవస్థను నాశనం చేస్తాయి. దాంతో ఉదరంలో జీర్ణరసాల ఉత్పత్తిలో సమతుల్యత ఉండదు. మొదట్లో చిన్న సమస్యలే అనుకున్నవి ఆ తర్వాత తీవ్రస్థాయికి చేరతాయి.

ప్రధానంగా, సక్రమమైన తిండి అలవాట్లు లేకపోతే మధుమేహం బారినపడే ముప్పు ఎక్కువ. సరైన సమయంలో ఆహారం తీసుకోకపోవడం, మధ్యాహ్న భోజనం వరకు పరగడుపునే ఉండడం శరీరంలో ఇన్సులిన్ స్థాయులను కుదుపులకు గురిచేస్తాయి. దాంతో బ్లడ్ సుగర్ హెచ్చుతగ్గులకు లోనవుతుంది. ఇక, కొన్ని రకాల ఆహార పదార్థాలు క్యాన్సర్ కు దారితీస్తాయి. ఒబేసిటీతో పాటు 13 రకాల క్యాన్సర్లకు అనారోగ్యకర ఆహారమే కారణమని పరిశోధకులు గుర్తించారు. మెనింజియోమా, థైరాయిడ్, అడెనోకార్సినోమా, ఈసోఫేగస్, మల్టీపుల్ మైలోమా, కిడ్నీ, యూట్రస్, ఓవరీ, లివర్, గాల్ బ్లాడర్, ఉదరం, ప్యాంక్రియాస్, బ్రెస్ట్ క్యాన్సర్ లకు అనారోగ్యకరమైన తిండికి సంబంధం ఉందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి.

మధ్యాహ్న భోజనంలో బలమైన పోషకాహారం తీసుకోకపోతే గుండె బలహీనపడుతుంది. అదే సమయంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఉప్పు మోతాదు మించరాదు. ప్రతిరోజు పెద్దవాళ్లు 2,300 ఎంజీ కంటే ఎక్కువ ఉప్పు తీసుకోరాదు. అయితే ప్రస్తుతకాలంలో ప్యాకేజ్డ్ ఫుడ్స్ రూపంలో మనకు తెలియకుండానే ఉప్పు అధికంగా తీసుకుంటున్నాం. ఆరోగ్యకరమైన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సోడియం వినియోగాన్ని నియంత్రించవచ్చు.

గుసగుస.. నటవారసులకు జీరో బజ్

అగ్ర హీరో లేదా అగ్ర హీరోయిన్ కుటుంబం నుంచి నటవారసులు తెరకు పరిచయం అవుతున్నారు! అంటే.. దానికి ఎంతో క్రేజ్ ఉంటుంది. మహేష్, చరణ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి నటవారసులు బరిలో దిగినప్పుడు ఫ్యాన్స్ లో హంగామా ఎలా ఉందో చూసాం. కొంతమంది నటవారసురాళ్లు తెరకు పరిచయమైనా అభిమానులు ఆసక్తిని కనబరిచారు. కానీ ఇప్పుడు ఏమైందో కానీ.. అమీర్ ఖాన్ అంతటి పెద్ద స్టార్ కుమారుడు జునైద్ ఖాన్ నటించిన సినిమాకి .. శ్రీదేవి నటవారసురాలు ఖుషీ కపూర్ నటించిన సినిమాకి ఆశించినంత బజ్ లేకపోవడం ఆశ్చర్యపరుస్తోంది. ఎక్కడ తేడా కొట్టిందో కానీ బుక్ మై షో సహా ఆన్ లైన్ టికెటింగ్ లో అస్సలు ఏమాత్రం హైప్ లేదు. పోటీ బరిలో పెద్ద సూపర్ స్టార్ల సినిమాలు కూడా ఏం లేవు. అయినా జునైద్ – ఖుషి కపూర్ జంటగా నటించిన లవ్ యాపా చిత్రానికి టికెట్ సేల్ ఆశించిన విధంగా లేకపోవడం నిరాశపరుస్తోంది. మరోవైపు హిమేష్ రేషమ్మియా నటించిన రెట్రో సినిమా– బాడ్ యాస్ రవికుమార్ కి అద్భుతమైన టికెట్ సేల్ కనిపిస్తోంది. రేషమ్మియాకు ఉన్న ఫాలోయింగ్ దృష్ట్యా అతడి కోసం జనం థియేటర్లకు తరలి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కుటుంబం నుంచి హీరో వస్తున్నాడు! అంటే అంతగా బజ్ లేకపోవడం నిజంగా ఆశ్చర్యపరుస్తోంది. లవ్ యాపా టీజర్లు, ట్రైలర్లు , పోస్టర్లు, పాటలతో హంగామా సృష్టించాలని ప్రయత్నించినా, అమీర్ ఖాన్ స్వయంగా బరిలో దిగి కేవ్ మేన్ అవతారం ఎత్తి వీధుల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించినా కానీ లవ్ యాపాకు ఆన్ లైన్ టికెట్ సేల్ ఆశించినంతగా లేదు. లవ్ యాపా ఫిబ్రవరి 7న విడుదలవుతోంది. పరిమిత థియేటర్లలో విడుదల చేస్తున్నా ఈ సినిమాని చూసేందుకు జనం కదిలి రావడం లేదు. దీనికి అద్వైత్ చందన్ దర్శకత్వం వహించాడు. లవ్ యాపా రిలీజైన కొన్ని రోజుల తర్వాత మొన్నటి మార్కో తరహాలో లేటుగా అయినా పుంజుకుంటుందేమో! చూడాలి. తమిళ బ్లాక్ బస్టర్ లవ్ టుడే కి రీమేక్ గా రూపొందించిన లవ్ యాపా డెబ్యూ స్టార్లను ఆదుకుంటుందా లేదా వేచి చూడాల్సిందే.

ఇటీవల జరిగిన ఈవెంట్‌లో చిత్రాంగద సింగ్ ఎరుపు రంగులో కాలిపోయింది

అలయ ఎఫ్ స్టైలిష్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు

రామ్ కి ఆ డైరెక్టర్ దొరికే ఛాన్స్ ఉందా..?

డైరెక్టర్ హీరో కొన్ని కాంబినేషన్స్ అలా సెట్ అవ్వడం కోసం ప్రయత్నాలు జరుగుతాయి. దాదాపు అంతా ఓకే అనుకునే టైం లో ఎక్కడో ఒక చిన్న డౌట్ కొద్దీ ఆ ప్రాజెక్ట్ లను ఆపేస్తుంటారు. ఆ తర్వాత ఆ డైరెక్టర్ వరుస హిట్లు మీద హిట్లు కొట్టి హీరోకి దొరికే ఛాన్స్ లేకుండా బిజీ అవుతారు. ఈ పరిస్థితి ప్రస్తుతం హీరో రామ్ కి వచ్చినట్టు అనిపిస్తుంది. ఎనర్జిటిక్ స్టార్ గా రామ్ తను చేస్తున్న ప్రతి సినిమాలో తన ఎనర్జీ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తూ వస్తున్నాడు. ముఖ్యంగా రామ్ సినిమాలో ఫ్యాన్స్ కోరుకునే అన్ని అంశాలు ఉండేలా చూసుకుంటాడు. ఐతే కెరీర్ పరంగా రేసులో కాస్త వెనకపడినట్టు ఉన్నా కూడా ప్రతి కొత్త సినిమాకు ఫ్యాన్స్ లో జోష్ తెస్తాడు రామ్. ప్రస్తుతం రామ్ మహేష్ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమాలో రామ్ లుక్ క్యారెక్టరైజేషన్ అంతా సూపర్ గా ఉంటాయని అంటున్నారు. ఐతే రీసెంట్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తో రామ్ సినిమా గురించి చర్చలు జరిగాయి. అసలైతే రామ్ అనిల్ రావిపూడి కలిసి రాజా ది గ్రేట్ సినిమా చేయాలి.

రామ్ అఫీషియల్ గానే ఆ ప్రాజెక్ట్ గురించి తన ట్విట్టర్ లో రాసుకొచ్చాడు. ఐతే సినిమా ఓకే అనుకున్నాక లాస్ట్ మినిట్ లో వెనక్కి తగ్గారు. అంతా రామ్ తో అనిల్ కి తేడాలు వచ్చాయని చెప్పారు. కానీ అనిల్ రావిపూడి రైటర్ గా ఉన్నప్పటి నుంచి రామ్ బాగా తెలుసు. అతను చేసిన మాస్ సినిమాలకు అనిల్ రైటింగ్ అందించాడు. ఐతే వరుస మాస్ సినిమాలు అవుతున్నాయని అనుకుని రాజా ది గ్రేట్ వద్దనుకున్నారట. ఐతే అప్పుడు మిస్సైన ఈ కాంబో మళ్లీ కలిసి చేయలేదు.

ఇప్పుడు అనిల్ రావిపూడి తో సినిమా అంటే ఆల్మోస్ట్ సూపర్ హిట్ పక్కా అనేలా సెట్ చేసుకున్నాడు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో రీజనల్ సినిమాతో 300 కోట్లు కలెక్షన్స్ రాబట్టాడు. క్రెడిట్ లో ఎక్కువ శాతం వెంకటేష్ కి ఇచ్చినా అనిల్ డైరెక్షన్, ప్రమోషనల్ కాన్సెప్టులు అన్ని బాగా వర్క్ అవుట్ అయ్యాయని చెప్పొచ్చు. సో నెక్స్ట్ అనిల్ రావిపూడి మెగాస్టార్ చిరంజీవితో చేస్తున్నాడు. మరి అలాంటిది రామ్ తో అనిల్ రావిపూడి సినిమా చేయడం ప్రస్తుతానికి అయితే కష్టమే అని చెప్పొచ్చు. ఐతే రామ్ లోని ఎనర్జీని పర్ఫెక్ట్ గా వాడుకునేలా అనిల్ మార్క్ సినిమా వస్తే మాత్రం హిట్ పడినట్టే అని చెప్పుకుంటున్నారు.